

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 14, జూన్ 2025 | 16 పేజీలు


అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్న

# కాంగ్రెస్ ప్రభుత్వం..

రాబోయే 4 ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం : పొంగులేటి



16వ పేజీలో...

బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆర్థిక పరిస్థితి

# నాశనం



పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు, ఎంఎల్ఎ విజయ రమణారావు

2వ పేజీలో...

- ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్లు
- పెద్దపల్లి జిల్లాలో 4 నూతన పోలీస్ స్టేషన్లను ప్రారంభించిన మంత్రులు
- తెలంగాణ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూనే అభివృద్ధి, సంక్షేమం అమలు
- భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం
- రాబోయే 4 ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి

పెద్దపల్లి జిల్లా బ్యూరో ప్రభాతవార్త. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆర్థిక పరిస్థితి నాశనం అయ్యిందని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూనే అదే సమయంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 4 నూతన పోలీస్ స్టేషన్లను ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. జిల్లాలోని ఎలిగేడు మండల పోలీస్ స్టేషన్, పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్‌ల ప్రారంభోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా ఛైర్మన్ కే.నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావులతో కలిసి ప్రారంభించారు.









## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



16వ పేజీలో...




## బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆర్థిక పరిస్థితి నాశనం

-ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్లు

-పెద్దపల్లి జిల్లాలో 4 నూతన పోలీస్ స్టేషన్లను ప్రారంభించిన మంత్రులు

-తెలంగాణ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూనే అభివృద్ధి, సంక్షేమం అమలు

-భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

-రాబోయే 4 ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి

పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త:



గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆర్థిక పరిస్థితి నాశనం అయ్యిందని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూనే అదే సమయంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 4 నూతన పోలీస్ స్టేషన్లను ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. జిల్లాలోని ఎలిగేడు మండల పోలీస్ స్టేషన్, పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్ల ప్రారంభోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే.నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావులతో కలిసి ప్రారంభించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచిన్నం చేసినప్పటికీ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అదనంగా నూతనంగా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలం పాలకుల కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ది పొందారని, అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, పేదలకు సన్న బియ్యం పంపిణీ, 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని, రాబోయే 4 సంవత్సరాల కాలంలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టాలని ప్రభుత్వ లక్ష ్యమని అన్నారు. మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మండలం ఏర్పాటు చేసిన 24 సంవత్సరాల తర్వాత స్థానిక ఎమ్మెల్యే కృషి ఫలితంగా నేడు పోలీస్ స్టేషన్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి హామీ మేరకు అత్యాధునిక సదుపాయాలతో ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలను వసతులను ప్రజా ప్రభుత్వం మెరుగుపర్చిందని, జిల్లా కలెక్టర్ సతీమణి ఇటీవల గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో ప్రసవించిందని, ప్రభుత్వ ఆసుపత్రిని ఉపయోగించే ప్రజలలో భరోసా కల్పించినందుకు మంత్రి జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 57వ మండలంగా 2001 సంవత్సరంలో ఎలిగేడు ఏర్పాటు కావడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎలిగేడు పోలీస్ స్టేషన్ హామి గత పాలకులు నిరక్ష ్యం చేసిందని, ప్రజా పాలన వచ్చిన తర్వాత శ్రీధర్ బాబు నాయకత్వంలో ముఖ్యమంత్రి ఒప్పించి నేడు ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ, కమిషనరేట్ పరిధిలో నాలుగు నూతన పోలీస్ స్టేషన్‌లను ఒకే రోజు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, మంత్రి, ఎమ్మెల్యే కృషి ఫలితంగా ఇది సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు,

## తెలంగాణ ప్రభుత్వ క్రీడ పాఠశాలలకు మండలంలోఎంపిక..

బీర్ పూర్ ప్రభాతవార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ క్రీడ పాఠశాలల్లో ప్రవేశానికి విద్యార్థిని విద్యార్థుల ఎంపికకు పరీక్షలు నిర్వహిస్తున్నట్టు మండల విద్యాధికారి నాగభూషణం తెలిపారు. 2025 26 విద్యా సంవత్సరానికి 4 వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని విద్యార్థులు జూన్ 15వ తేదీ 5 గంటల లోపు వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకునేవారు 2016 సెప్టెంబర్ 1 నుండి 2017 ఆగస్టు 31 మధ్య జన్మించిన వారై ఉండాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి మండల స్థాయిలో 16వ తేదీ నుండి 19వ తేదీ మధ్య మండల కేంద్రంలో ఎంపిక చేయడం జరుగుతుందని క్రీడ పోటీలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు వారి వెంట ఆధార్ కార్డు, 4 వ తరగతి స్టడీ సర్టిఫికెట్, పుట్టిన తేదీ సర్టిఫికెట్, 3 వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, 5 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, క్యాస్ట్ కమ్యూనిటీ సర్టిఫికెట్ తమ వెంట తీసుకొని రావాలని తెలిపారు. క్రీడా పాఠశాల విద్యార్థి విద్యార్థులు ఎంపికకు సంబంధించి కార్యాచరణ మీటింగ్ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ , ప్రైమరీ స్కూల్ క్రీడా ఉపాధ్యాయులు లక్ష్మణ్, మంజుల, ధరణి పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి

### గ్రామ రెవెన్యూ సదస్సులు ఆర్డిఓ మధుసూదన్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ తక్కళ్ళపల్లి ధర్మారం గ్రామములో శుక్రవారం గ్రామ రెవెన్యూ సదస్సులను రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ పరిశీలించారు. భూ రికార్డుల లో తప్పుగా నమోదు అయిన విస్తీర్ణం గాని పట్టదారుల పేరు గాని పట్టాదారు మరణించిన వారి వారసుల పేర్లు రికార్డులలో నమోదు గాని యెడల దరఖాస్తు చేసుకోనుటకు అవకాశం ఉంది అని, ఇట్టి అవకాశం రైతులు అందరూ వినియోగించుకోగలరు అని జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ తహసీల్దార్ శ్రీనివాస్ ,టీం లీడర్ నాయబ్ తహసీల్దార్, అరుణ్ కుమార్, గిర్ధవర్ లు భూమయ్య ,శ్యామెషోద్దీన్ ,సీనియర్ సహాయకులు గంగారాం, జూనియర్ సహాయకులు నిరంజన్, శ్రీనువాస్, రాజేందర్ ,భాస్కర్, గంగరాజం, జయ, సుజాత, రాము, సల్మాన్ ,తక్కళ్ళపల్లి ,ధర్మారం పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## మొహర్రం కు నిధులు విడుదల చేయాలి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పైసా నిధులివ్వలేదు

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ను కోరిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:

షియా ముస్లింలకు అత్యంత పవిత్రమైన మొహర్రం కు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తో శుక్రవారం ఫోన్ లో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం 2023లో మొహర్రం నిర్వహణకు నిధులు విడుదల చేసిందని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వలేదని తెలిపారు. మొహర్రం కు ఏనుగుపై ఊరేగింపు తీయడం షియా ముస్లింల సంప్రదాయమని గుర్తు చేశారు. 2024లో ఏనుగుపై ఊరేగింపు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని,ఇది షియా ముస్లింల మనసులను గాయపరిచిందని వివరించారు. ప్రభుత్వం ఈసారి ఇలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని సూచించారు.కేసీఆర్ ప్రభుత్వం ఎంత వైభవంగా, సంప్రదాయ బద్ధంగా మొహర్రం ను నిర్వహించిందో కాంగ్రెస్ ప్రభుత్వం అంతే వైభవంగా మోహర్రం నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పందిస్తూ నిధుల విడుదల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, మోహర్రం ను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు.

## పాఠశాలల విద్యార్థుల సంఖ్య పెంచాలి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని జిల్లా విద్యా అధికారి కే రాము పేర్కొన్నారు.సామూహిక అక్షర అభ్యాసం లో జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము బడిబాటలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో జరుగుచున్న వివిధ కార్యక్రమాల అమలులో శుక్రవారం తేదీ 13 నాడు జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో “సామూహిక అక్షర అభ్యాసం“మరియు ఉన్నత పాఠశాలల్లో “బాలసభలు“ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము మల్లాపూర్ మండలంలోని హుసేన్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో కొత్తగా నమోదైన 16 మంది విద్యార్థులకు అక్షర అభ్యాసం చేయించి వారందరికీ పలకలు అందజేసినారు. హాజరైన తలిదండ్రుల తో మాట్లాడుతూ ఇట్టి పిల్లలందరినీ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని, తప్పనిసరిగా పిల్లలను ఉన్నత స్థాయికి చేరేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

## విమాన ప్రమాదం విచారకరం

### -న్యాయవిచారణ జరిపించాలి

### - మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

### - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విమాన ప్రమాదం ఎంతో విచార కరమని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జారీ పించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుఅహ్మదాబాద్ జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరా భవన్ నుండి కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శించి నివాళులు అర్పించారు...ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి గ పాల్గొన్నారుప్రమాదంలో మరణించిన వారికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ...న్యాయ విచారణ తోనే ప్రజలలో విశ్వాసం కలిగించ కలుగుతాం...న్యాయ విచారణ ప్రధానం ప్రభుత్వం జ్యూడిషియల్ ఎంక్వైరి చేపించాలినిన్నటి విమాన దుర్ఘటన జరగడం 241 మంది ప్రయాణికులు 20 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అతిపెద్ద దుర్ఘటనగా పేర్కొనక తప్పదుమృతుల పౌరులకు అందరికీ జగిత్యాల కాంగ్రెస్ పార్టీ తరపున నివాళులు అర్పిస్తూవాస్తవంగా ఇంత పెద్ద విమాన దుర్ఘటన జరగడానికి బాధ్యులు ప్రభుత్వ నిర్వాహణలో కొనసాగుతున్న ఎయిర్ ఇండియాను ప్రైవేట్ పరం చేయడంతోనే ఇవాళ టాటా నిర్వాహకులు కేవలం వ్యాపారం దుప్పదంతోని లాభాలు సేకరనతో గత వారం రోజుల నుండి నిర్వదికంగా విమానం వినియోగించడంతో దానికి సాంకేతికంగా పరీక్షలు గాని లోపాలు గాని పైలెట్ యాజమాన్యానికి తెలియజేసిన కూడా పరిగణంలోకి తీసుకోకుండా నడపడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది అని చెప్పక తప్పదుమొత్తం ప్రపంచానికి చెందినటువంటి వివిధ దేశాల ప్రయాణికులు ప్రయాణం చేయడం జరుగుతుంది భారత దేశానికి చెందిన పౌరులతో పాటుగా యావత్ ప్రపంచానికి దిగ్భ్రాంతిగా దురదృష్టకరమైన సంఘటనగా అహ్మదాబాద్ విమాన దుర్ఘటప్రభుత్వం అనేది ఏదైతే ఉందో వ్యాపార దృక్పథంతోనే కాకుండా ప్రజా సంక్షేమం ప్రధానంగా పౌర సంక్షేమం ప్రధానంగా బాధ్యతలు కర్తవ్యాలు నిర్వహించాలి ఎప్పుడైతే ఎయిర్ ఇండియాను ప్రైవేటీకరణ చేయాలని ప్రభుత్వం సంకల్పించిందో దాని నిర్వహణలో ఎప్పటికప్పుడు సాంకేతికంగా పరీక్షలు నిర్వహింపచేయడం సాధారణం అటువంటి పరీక్షలు నిర్వహింప చేయలేకపోవడంతోని ప్రమాదం జరిగిందని అందరూ భావిస్తున్నారుఈ ప్రమాదం జరగడంతోని యావత్ భారత జాతి దిగ్భ్రాంతికి గురికావడం యావత్ భారత జాతి నివాళులర్పిస్తుందిముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ సంఘటన జరిగిన వెనివెంటనే స్పందించి సంఘటనకు బాధ్యులైనటువంటి నిర్వాహకులు ఎవరైనా శాఖ పరంగా ప్రభుత్వ పరంగానే విచారణ అనేది కాకుండా దీనికి సంబంధించి జ్యూడిషియల్ ఎంక్వయిరీ న్యాయ విచారణ చేయాల్సినటువంటి ఆవిష్కత ఉందిజ్యూడిషల్ ఎంక్వైరీ న్యాయ విచారణ చేపట్టగలిగినప్పుడు మాత్రమే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందిభవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టేటువంటి అవకాశం ఉంటుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రధాని నరేంద్ర మోడీ గారిని వారు బాధ్యత వహించాలి వారు బాధ్యత వహించి భవిష్యత్తులో ఈ విధమైనటువంటి దుర్ఘటనలు సంభవించకుండా జరగకుండా విమాన ప్రయాణమే కానీ రైలు ప్రయాణం కానీ రోడ్డు ప్రయాణంలో ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకునే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది టాటా ఎయిర్ ఇండియా నిర్వాహకులు ఏ మేరకు పరిహారం చెల్లిస్తున్నారు సమస్య కాదు టాటా ఎయిర్ ఇండియా నిర్వాహకులు ఆర్థికంగా పరిహారం చెల్లించడంతోనే ఆ కుటుంబాలకు చెందినటువంటి శోకాన్ని మనం పూర్తి చేయలేం ఆ కుటుంబాలను ఆదుకోవడం ఒక బాధ్యత భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత చేపట్టి నైతికంగా కూడా బాధ్యత వహించాలిభవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ తక్షణమే నిష్పక్షపాతమైనటువంటి విచారణ జ్యూడీషియల్ ఎంక్వయిరీ న్యాయ విచారణ సిట్టింగ్ జడ్జితో సుప్రీంకోర్టు అత్యుత్తమైనటువంటి న్యాయ నిపుణులతో విచారణ కమిటీ వేయాల్సిన ఆవశ్యకత ఉందికాంగ్రెస్ పార్టీ పక్షాన జ్యూడీషియల్ ఎంక్వయిరీ డిమాండ్ చేస్తునాంఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మాజీ సర్పంచులు కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మైనారిటీ నాయకులు ఎన్ ఎస్ యు ఐనాయకులు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు



# జర్నలిస్ట్ నాగేశ్వర వరప్రసాద్ ఆత్మహత్యాయత్నంకు కారకులైన వారిని అరెస్టు చేయాలి

## బాధితునికి న్యాయం చేయాలి

## టి.యు.డబ్ల్యూ.జే.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

## జె సురేంద్ర కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల వార్త జర్నలిస్టు నాగేశ్వర వరప్రసాద్,ఆత్మహత్య యత్నంకు కారకు రాయిన వారిని అరెస్టు చేసి బాధితునికి న్యాయం చేయాలని టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె సురేందర్ కుమార్ పేర్కొన్నారు . జగిత్యాల లోని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి జర్నలిస్టు నాగేశ్వరరావుని పరామర్శించారు వీరి కుటుంబానికి న్యాయం చేస్తామని వీరి కుటుంబానికి జర్నలిస్టు యూనియన్ అండగా ఉంటుందని ధైర్యాన్నిచ్చారు, వరప్రసాద్ ఆత్మహత్యానికి కారకులైన వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకొని నిందితులను అరెస్టు చేయాలని జగిత్యాల జిల్లా జర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజే,ఐజేయు పక్షాన జిల్లా పోలీస్ యంత్రాంగానికి జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం అధికారులను కలిసి విన్నవించారు జర్నలిస్టు వృత్తిపరంగా జరిగిన సంఘటన కాదు జర్నలిస్టుగా రెండున్నర దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న వరప్రసాద్ ను అతడి వ్యాపార పరంగా ఇబ్బందులకు, ఆర్థికంగా నష్టపరుస్తూ తీవ్ర మానసిక వేదనకు గురి చేసిన చౌవులమద్ది గ్రామ కుల సంఘ భూ కొనుగోలు అంశంలో ఆ సంఘ లో కొందరి టార్చర్ భరించలేక ఆర్థికంగా నష్టపోయి జర్నలిస్టు నాగేశ్వర వరప్రసాద్ ఈనెల 10న అదే గ్రామంలో, వేధించిన వారి ఇంటి ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంటూ సూసైడ్ నోట్ లో వారి పేర్లు పేర్కొన్నాడు. ప్రస్తుతం జర్నలిస్టు జగిత్యాల్ ప్రైవేట్ ఆస్పత్రిలో కోలుకుంటున్నాడు.

### ప్రేక్షక పాత్రలో పోలీస్ యంత్రాంగం

సూసైడ్ నోట్ లో తనను వేధించిన వారి పేర్లు స్పష్టంగా పేర్కొంటూ. నా మరణానంతరం నాకు రావాల్సిన డబ్బులు నా భార్య పిల్లలకు ఇప్పించాల్సిందిగా జిల్లా ఎస్పీ, కలెక్టర్ కు అందులో విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగేతర శక్తులుగా కుల సంఘాలుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిన హక్కులు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సమాజం మనుగడ కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. జర్నలిస్టు నాగేశ్వర వరప్రసాద్, సంఘటన పట్ల జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ను కలసి వాస్తవాలు జరిగిన సంఘటన, ఆర్థికంగా నష్టపరిచిన కారకులను వెంటనే అరెస్టు చేయాలని ఎస్పీ కార్యాలయానికి వెళ్ళగా ఎస్పీ అందుబాటులో లేరు. జరిగిన సంఘటన తీరును నిశితంగా పరిశీలిస్తే కుల సంఘ పెద్దలకు మెట్టుపల్లి పోలీస్ యంత్రాంగం పరోక్షంగా సహకారం ఇస్తున్నదనే అనుమానాలు ఉన్నాయని, జిల్లా జర్నలిస్టు యూనియన్ భావిస్తున్నదని తెలిపారు . ఆత్మహత్యాయత్నానికి ప్రేరేపితులుగా సూసైడ్ నోట్ లో పేర్లు ఉన్నవారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### భవిష్యత్ కార్యాచరణ

జర్నలిస్టు పై జరిగిన అన్యాయానికి రాష్ట్ర యూనియన్ నాయకత్వంతో చర్చించి జర్నలిస్టుకు అతని కుటుంబానికి న్యాయం కోసం త్వరలో జిల్లా కేంద్రంలో కార్యాచరణ ప్రణాళిక చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి పాత్రికేయులు ఏ రాజేందర్ రెడ్డి సిరిసిల్ల వేణుగోపాల్ కే లక్ష్మారెడ్డి ముసిపట్లదేవేందర్ గాజుల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## కరెంట్ షాక్ తో ఒకరు మృతి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



ఇంట్లో బోర్ మోటర్ రిపేర్ చేస్తుంటే అకస్మాత్ గా కరెంట్ షాక్ కొట్టి మృతి చెందిన ఘటన మండల కేంద్రం తిమ్మాపూర్ లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన న్యాలం హరీష్ (35) ఇంట్లో బోర్ మరమ్మతు చేస్తుండగా ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబానికి సాయం చేసి ఆదుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ సత్య నారాయణ ను గ్రామస్తులు కోరుతున్నారు.

## భూవివాదం లో మహిళపై దాడి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

కొంతకాలంగా జరుగుతున్న భూవివాదం లో మహిళపై దాడి చేసిన ఘటన గొల్లపల్లి మండలం గుంజపడుగు శివారులోని వ్యవసాయ భూమిలో శుక్రవారం జరిగింది.స్థానికులు ,ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం.మండలం లోని అగ్గిమల్ల గ్రామానికి చెందిన సట్ట లత ,వాళ్ళ చిన్న మామ నారాయణ కు గత కొంత కాలంగా గుంజపడుగు శివారులో గల వ్యవసాయ భూమి విషయమై భువివాదాలు ఉన్నాయి.శుక్రవారం వ్యవసాయ భూమి వద్దకు నారాయణ వెళ్ళగా ఈ విషయం లత కు తెలియటంతో అక్కడకు వచ్చింది దీంతో వారు ఘర్షణ పడగా ఆగ్రహించిన నారాయణ లతపై గొడ్డలితో దాడి చేశాడు. లత ఇచ్చిన పిర్యాదు మేరకు నారాయణ,కస్తూరి భూషణ్ రెడ్డి ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సతీష్ తెలిపారు.

## తాగిన మైకంలో అన్నను కొట్టి చంపిన తమ్ముడు

పెగడపల్లి , ప్రభాతవార్త:

మండలంలోని ఐతుపల్లి గ్రామంలో తాగిన మైకంలో తమ్ముడు తన అన్నయ్యను కర్రతో కొట్టి చంపాడు. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఐతుపల్లి గ్రామానికి చెందిన కూన నర్సయ్య, రాములు అన్నదమ్ములు, వీరి మధ్య కొంతకాలంగా భూ వివాదాలతో గొడవలు జరుగుతున్నాయి.గురువారం రాత్రి పెద్దమ్మ బోనాల్లో ఇద్దరు అన్న దమ్ములు అతిగా మద్యం సేవించారు. మద్యం తాగిన తర్వాత పాత గొడవలు గుర్తు చేసుకుంటూ గొడవకు దిగారు. ఆవేశంతో తమ్ముడు రాములు తన అన్న నర్సయ్య (50)ను తలపై కర్రతో కొట్టగా తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. మృతుని భార్య రాజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల సిఐ నీలం రవికుమార్ తెలిపారు.

## మహిళను హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలో 2022 జూలై 8న మొరపల్లి గ్రామ శివారు చెరువులో గుర్తు తెలియని మహిళ అనుమాదాస్పద స్థితిలో మృతి చెందింది . గ్రామ సెక్రెటరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ అనుమానాస్పద మహిళ మృతి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసును అప్పటి సిఐ కృష్ణ కుమార్ దర్యాప్తు చేయగా సదరు మహిళ పేరు అంజలి గ్రామము తాటిపల్లి మండలం మల్యాల గా గుర్తించారు. కేసును మరింత లోతుగా విచారణ చేయగా అంజలి యొక్క మానసిక ఆరోగ్యం బాగా లేక ఆమె యొక్క భర్త అయిన కోట్ల రాజశేఖర్ చాలా ఆసుపత్రులు తిరిగి ఎక్కడ కూడా ఆరోగ్యం నయం కాకపోగా అతను మానసిక ఒత్తిడికి గురై తన భార్యను చంపడం వల్ల తాను సంతోషంగా ఉండవచ్చని పథకం ప్రకారం అతని స్నేహితుడైన అడువాలు నరేష్ ను సంప్రదించి వారు ఇద్దరు కలిసి మోరపల్లి గ్రామ శివారులో గల చెరువు దగ్గరికి తేదీ 2022 జూలై 07 తేదీన అంజలిని తీసుకొని వెళ్లి పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతు కోసి చెరువులో పడి వేశారు. కేసు ను దర్యాప్తు చేసిన పోలీసులు నేరం చేసిన నిందితులు అయన కోట్ల రాజశేఖర్ , అడువాలు నరేష్ లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన న్యాయమూర్తి ఎస్. నారాయణ ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ జడ్జ్ జగిత్యాల ఇద్ధరు నిందితులకు జీవిత ఖైదు పాటు ఒక్కరికీ 15000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. కేసును పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను సాక్షులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి శిక్ష పడటానిక కృషిచేసిన అడిషనల్ పీపీ మల్లేశం,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా రూరల్ ఇన్స్పెక్టర్ వై కృష్ణ కుమార్, ఎస్ఐ ఏ అనిల్, సిఎంఎస్ ఎస్ ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ , సిఎంఎస్ కానిస్టేబుల్ రాజు లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## సహజ వ్యవసాయంపైన అవగాహన సదస్సు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పైన రైతులకి అవగాహన సదస్సు శుక్రవారం డబ్బా గ్రామంలో వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతు సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఇబ్రహీంపట్నం మండలం లో డబ్బా గ్రామాన్ని ఎంచుకోవడం జరిగిందని వివరించారు. పంటల సాగు కోసం రైతులు అధికంగా రసాయన ఎరువులు, పురుగులు మందులు వాడుతున్నారని, వీటి పైన రైతు ఆధార పడటాన్ని తగ్గించి రైతుల పంట పెట్టుబడిన్ని తగ్గించడం కోసం గో మూత్రం, ఆవు పేడ తో సహజంగా తయారు అయ్యే బీజమృతం, జీవామృతం వంటి వాటిని వాడి నేల సారాన్ని పెంపొందించి నేల యొక్క సహజ స్థితిని పెంపొందించడం, రసాయన అవశేషాలు లేకుండా ఆహారాన్ని పొందడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని రైతులకి తెలియ జేశారు. డబ్బా గ్రామం పైలాట్ గ్రామంగా ఎంపిక కాబడిందని, రైతులు తమకు ఉన్న వ్యవసాయ భూమిలో ఒక ఎకరం సహజ వ్యవసాయం చేయడానికి ముందుకి రావాల్సిందిగా కోరారు .ఈకార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ గంగాధర్ , కాంగ్రెస్ యువ నాయకులు జీవన్ , వ్యవసాయ విస్తీర్ణం అధికారులు సాయికృప, వినోద్ రైతులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. వ్యక్తి మృతి

శంకరపట్నం, ప్రభాతవార్త:

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనములు డీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల, మండలం లోని మొలంగూర్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మొలంగూర్ గ్రామానికి చెందిన కనకం తిరుపతి, రాజాపూర్ గ్రామనికి చెందిన చ్నితిరెడ్డి లింగారెడ్డి ల రెండు ద్విచక్ర వాహనాలు డీ కొనగా లింగారెడ్డి తారు రోడ్డు మీద పడగా తలకు బలమైన దెబ్బ తగలడంతో 108 వాహనానికి సమాచారం అందించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గ మ్నధ్యలో లింగారెడ్డి మరణించినట్ల డాక్టర్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో పాటు గోధూర్, డబ్బా, వేములకుర్తి, వర్షకొండ, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం పిల్లలకు నిర్వహించారు. ఎంఈఓ బండారి మధు మాట్లాడుతూ శిక్షణార్థులైన, నాణ్యత గలిగే ఉపాధ్యాయులచే ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన అందిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వంచే ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం తదిత సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని గుర్తు చేశారు. కాగా శుక్రవారం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రాల విజయలక్ష్మి ్ర, అచ్చ విజయభాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, తనుగుల రమేష్, రాజేష్, అశోక్, నరేష్, శంకర్, హరి ప్రసాద్, అల్లకట్టు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నపేటలో వ్యక్తి హత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో వ్యక్తి హత్యకు గురైన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మండే సతీష్ అనుమానాస్పద స్థితిలో హత్యకు గురయ్యాడు. ఖాళీ సీసాలతో సతీష్ ను హత్య చేసినట్లు తెలుస్తుంది. తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో వ్యక్తి అక్కడికక్కడే సంఘటన స్థలంలో మృతి చెందాడు. గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసినట్టుగా స్థానికులు అనుమానిస్తున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎస్సై ప్రేమానందం సంఘటన స్థలానికి వెళ్లి జరిగిన సంఘటనను పరిశీలించారు. హత్యకు దారి తీసిన పూర్తి సమాచారం తెలియాల్సింది. మృతునికి ఇరువురు కుమారు న్నట్లు సమాచారం.

# కోరుట్ల వార్త



## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :*

కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామంలో వ్యవసాయ శాఖ జన వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లో రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే ఎరువులను వాడుతూ చేసే వ్యవసాయం వలన వ్యయాలు తక్కువవుతాయని, మట్టి ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. పంటల నాణ్యత, రుచి, రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు.జన వికాస ప్రోగ్రాం కోఆర్డినేటర్ మనీషా నేషనల్ మిషన్ అండ్ నాచురల్ ఫార్మింగ్ స్కీమ్



ద్వారా వచ్చు సబ్సిడీలను రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీహరి, ఏఎంసీ డైరెక్టర్ బాపురెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలు బలోపేతానికి కృషి చేద్దాం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*

అంగన్ వాడీ కేంద్రాల బలోపేతానికి అంకిత భావంతో కృషి చేయాలని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని రవీంద్ర రోడ్, ఖాజీపుర 2లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కాశ్ పాక మణెమ్మమాట్లాడుతూ అన్ని అంగన్ వాడి కేంద్రాల్లో మొక్కలు నాటుద్దాం.. విత్తనాలు వేద్దాం కిచెన్ గార్డెన్లను పెంపొదిద్దాం అన్నారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా పిల్లలకు



విద్యా బోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ జి. రాజమణి, ఆయా గంగాభవాని, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గజ్జెల కాంతం నియామకం హర్షణీయం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం ను తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియామించడం హర్షణీయమని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అన్నారు.శుక్రవారం కోరుట్లలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అంకిత భావంతో పని చేసిన గజ్జెల కాంతంను గుర్తించిన సోనియా గాంధీ అప్పుడే అప్పటి మంత్రి శంకర్రావు ను పక్కన పెట్టి కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి గా టిక్కెట్ ఇచ్చారని, ఓటమి పాలైన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రకటించిన నూతన పిసిసి రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇచ్చి గౌరవించడం ప్రభుత్వ కేబినెట్ లో స్పీకర్ తో సహా ఐదుగురు దళితులకు అవకాశం కల్పించడం పార్టీకి వున్న చిత్తశుద్ధి అభినందనీయమన్నారు.

## విమాన ప్రమాదంలో దుర్మరణం పై మౌనం పాటించిన గడి విద్యార్థులు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*



గుజరాత్ లో ఘోర విమాన ప్రమాదంలో 290 మంది దుర్మరణం చెందడం పట్ల వారి ఆత్మ శాంతి చేకూరాలని ఆశిస్తూ ప్రాథమిక పాఠశాల ఎస్సారెస్పీ క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల విద్యార్థులు ,ఉపాధ్యాయులు మౌనం పాటించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు, ఉపాధ్యాయులు సురేందర్, సురేఖ,ధన లక్ష్మి, సుమలత విద్యార్థులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జువ్వాడి కృష్ణారావు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



: నిన్న గుజరాత్ లోని అహ్మదాబాద్ నుండి లండన్ బయలుదేరిన విమానం కొద్ది క్షణాల్లోనే ప్రమాదానికి గురై విమానంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అదే ప్రమాదంలో వైద్య విద్యార్థులు మృతి చెందడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది ఘోరమైన ప్రమాదం అని అన్నారు. మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మ లకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం తదితరులున్నారు

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం


*కోరుట్ల, ప్రభాతవార్త*



: కోరుట్ల పట్టణ 13వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ విద్యార్థులతో అక్షరాలు దిద్దించారు. అనంతరం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పోషణతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మూడు నుంచి ఆరేళ్ల పిల్లల నమోదు ఫ్రీ స్కూల్ హాజరు పెంచడం ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడీ కేంద్రం బదులలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి సిలబస్ రూపొందించారని, ఆటపాటలతో పిల్లలకు విద్యా సృజనాత్మక వెలికి తీయడం జరుగుతుందన్నారు. అంగన్వాడిలోని పిల్లలకు ప్రభుత్వం యూనిఫాంలో ఆటవస్తులు ఫర్నిచర్ మ్యాట్లు ప్రియదర్శిని పుస్తకాలు అందిస్తుందన్నారు. అంగన్వాడి బడి ద్వారా మెరుగైన సేవలు అందజేస్తుందని, తల్లిదండ్రులు దగ్గర నుండి అంగన్వాడిలో పిల్లలు చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హిమగిరి, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మల్లాపూర్ నుండి హైదరాబాద్ బస్సు నడిపించాల్సిందిగా మంత్రి ని కోరిన జువ్వడి కృష్ణారావు

*కోరుట్ల, ప్రభాతవార్త :*



కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల కేంద్రం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు బస్సు నడిపించాల్సిందిగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు హైదరాబాదులోని మంత్రి నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన మల్లాపూర్ నుండి గొర్రెపల్లి, రేగుంట, సాతారం, ధర్మారం, ఐలాపూర్ కోరుట్ల మీదుగా హైదరాబాద్ వరకు బస్సు నడిపించడం వల్ల ఈ ప్రాంతంలో నుండి హైదరాబాద్ లో చదువుకుంటున్న విద్యార్థులు, ఉద్యోగులు ఇతరత్ర అవసరాల కోసం రాజధాని వెళ్లే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు. దీనికి మంత్రి ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన జువ్వాడి



*కోరుట్ల, ప్రభాతవార్త :*

రాష్ట్ర మంత్రిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు శుక్రవారం హైదరాబాదులోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని పిసిసి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ లో నెలకొన్న సమస్యల గురించి చర్చించారు.

## సహజ వ్యవసాయం పైన అవగాహన సదస్సు

*ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త*

: సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పైన రైతులకి అవగాహన సదస్సు శుక్రవారం డబ్బా గ్రామంలో వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతు సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఇబ్రహీంపట్నం మండలం లో డబ్బా గ్రామాన్ని ఎంచుకోవడం జరిగిందని వివరించారు. పంటల సాగు కోసం రైతులు అధికంగా రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడుతున్నారని, వీటి పైన రైతు ఆధార పడటాన్ని తగ్గించి రైతుల పంట పెట్టుబడిన్ని తగ్గించడం కోసం గో మూత్రం, ఆవు పేడ తో సహజంగా తయారు అయ్యే బీజామృతం, జీవామృతం వంటి వాటిని వాడి నేల సారాన్ని పెంపొందించి నేల యొక్క సహజ స్థితిని పెంపొందించడం, రసాయన అవశేషాలు లేకుండా ఆహారాన్ని పొందడం డబ్బా గ్రామం పైలాట్ గ్రామంగా ఎంపిక కాబడిందని, .ఈకార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ గంగాధర్ , కాంగ్రెస్ యువ నాయకులు జీవన్ , వ్యవసాయ విస్తీర్ణం అధికారులు సాయికృప, వినోద్ రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాదును రెండవ రాజధానిగా చేయాలి

భారతీయ పొలిటికల్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు, మన టిఆర్ఎస్ పార్టీ నేషనల్ ప్రెసిడెంట్ అశోక్ నేత



జగిత్యాల బ్యూరో ,ప్రభాత వార్త: హైదరాబాదును రెండో రాజధానిగా చేయాలని అదేవిధంగా సుప్రీంకోర్టు బెంచ్ కూడా ఏర్పాటు చేయాలని భారతీయ పొలిటికల్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు మన టిఆర్ఎస్ పార్టీ నేషనల్ ప్రెసిడెంట్ టైగర్ అశోక్ నేత డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 2019 సంవత్సరం నుండి వివిధ పార్టీలను కలుపుకొని దక్షిణ రాష్ట్రాలైనటువంటి కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు అనేక రకాలుగా అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. 6 రాష్ట్రాల,100 రిజిస్టర్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులతో పెద్ద ఎత్తున చారిత్రాత్మక పరిచయ వేదికగా కలిసి మాట్లాడుతూ హైదరాబాదు సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పడినట్లయితే ఇక్కడున్నటువంటి న్యాయవాదులు సుప్రీంకోర్టు న్యాయవాదులు కావచ్చు అదేవిధంగా సుప్రీంకోర్టు జడ్జిలుగా నియమించుకోవచ్చు.ప్రజలకు చాలా అందుబాటులో హైదరాబాదు సెంటర్ ప్లస్ అవుతుంది కాబట్టి ప్రజలకు డబ్బు కూడా ఆదవుతుంది తక్షణమేన్యాయం జరుగుతుంది.ఈ దేశానికి హైదరాబాదును రెండో రాజధానిగా చేయాలని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చినటువంటి అధ్యక్షులు ,తెలంగాణ రాష్ట్రాల్లోని ఉన్నటువంటి పార్టీల అధినేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ పొలిటికల్ ఫ్రంట్ జాతీయ చైర్మన్ టైగర్ అశోక్ నేత భారతీయ పొలిటికల్ ఫ్రంటు జాతీయ ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్ యాదవ్,ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సభ అధ్యక్షులు రాజ్ కుమార్ మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ తీన్మార్ మల్లన్న వివిధ రాష్ట్రాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతోనే ప్రభుత్వ పాఠశాలల మనుగడ : జిల్లా కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్

కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎస్టియు నాయకులు



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా 240 యూనిట్ల టాయిలెట్స్ , 98 కిచెన్ షెడ్ల మంజూరు చేసినందుకు స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జిల్లా నాయకులు శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.నాణ్యమైన విద్య ద్వారానే ప్రభుత్వ పాఠశాలలకు మనుగడ ఉంటుందని ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దే విధంగా కృషి చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతు ల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. విద్యారంగంలో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్,బైరం హరికిరణ్ ఉన్నారు.

### మున్సిపాలిటీ అభివృద్ధికి

# నిధుల మంజూరు హర్షనీయం

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్



రాయికల్ ప్రభాతవార్త: రాయికల్ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల నిధులను మంజూరు చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని అంగడి బజార్లో మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఏర్పడ్డ 18 మున్సిపాలిటీల అభివృద్ధికి అర్బన్ లోకల్ బాడీ పథకం కింద 270 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారని అన్నారు. కాగా రాయికల్ మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు.గత ప్రభుత్వం రాయికల్ మున్సిపాలిటీ కేటాయించిన 25 కోట్ల నిధులను ప్రణాళిక లేకుండా పనులు చేపట్టారని విమర్శించారు.ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలే తప్ప అవసరంలేని పనులు చేపట్టడంతో నిధులు దుర్వినియోగం అయ్యాన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన 15 కోట్ల నిధులను ప్రజా అభిప్రాయం మేరకు అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, షర్మిల, లత, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య,ఎద్దండి దివాకర్,బత్తిని భూమయ్య, వాసం దిలీప్, షాకీర్, కడకుంట్ల నరేష్, మున్ను, షంషీర్, అశోక్, మోబిన్, రాకేష్ నాయక్, రాజేష్, సంతోష్, నరసింహారెడ్డి, రాజారెడ్డి, ఆనందం, లక్ష్మీనారాయణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో పదవ శుక్రవారం జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, విదియ పర్వదినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకు మార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మహిళలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాదంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొద్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్, అర్చకులు,చిలుకముక్కు నాగరాజు, చిలకముక్కు విష్ణు ఆచార్య, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత, లత, జయశ్రీ, సంధ్య, శ్రీనిజ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపాలనాధికారులను సత్వరం నియమించాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త: జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామపాలనాధికారుల పోస్టుల కు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నియామక పత్రాలు అందజేయక పోవడంతో నిరాశకు లోనయ్యారని పూర్వ వీఆర్ఓ, వీఆర్ఏల జిల్లా గౌరవ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా 286 రెవెన్యూ గ్రామాలున్నాయని దీని ప్రకారము గ్రామానికి ఒకరు చొప్పున జీపీఓలని నియమించాల్సి ఉందని అన్నారు.గత రాత పరీక్షలో అర్హత సాధించిన 119 మంది ని 119 గ్రామాలకు నియమిస్తే మిగితా 167 గ్రామాలకు జీపీవో ల కొరత ఏర్పడుతుందన్నారు. తక్కువ మార్కులు వచ్చిన అనర్హులకు వారికి మరో అవకాశం కల్పించాలన్నారు. వీరికే బాధ్యతలు అప్పగించాల్సి వస్తే క్లస్టర్ విధానం లోనే సాధ్యమవుతుందని, గతంలోని రెవెన్యూ విధానం లోపాలను సరిదిద్దడానికి ప్రస్తుత ప్రభుత్వం రూపొందించిన భూభారతి ద్వారా రైతుల సమస్యలు తీర్చడానికి జీపిఓలను త్వరగా నియమిస్తేనే ఫలితం ఉంటుందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరినట్లు హరి అశోక్ కుమార్ తెలిపారు.

# జగిత్యాల వార్త



## పీఎం శ్రీ బీర్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

బీర్‌పూర్ ,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని పిఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరిపూర నాగభూషణం పాల్గొన్నారు. బడిబాట లో భాగంగా కొత్తగా నమోదైన నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ ,1వ తరగతి వరకు మొత్తం 12 మంది విద్యార్థులకు మండల విద్యాధికారి చేతుల మీద నుండి పలకలు , బలపాలు ఇచ్చి అక్షరాభ్యాసం చేయించి సరస్వతి మాత దివ్య ఆశీస్సుల కోసం పూజారి గంధం రమేష్ పాల్గొని సరస్వతి దేవి ఆశీస్సులు ఉండాలని పిల్లలకు అక్షరాభ్యాసం చేపించారు. కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాయి అలాగే ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్య ఉండడం ద్వారానే ఈ సంవత్సరం పదిమంది విద్యార్థులు గురుకులం పాఠశాలలో ఎంపిక అయ్యారని మరియు జిల్లాస్థాయిలో క్విజ్ పోటీలో ఎంపికయ్యారు అని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ఫీజులు కట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడవద్దని దయచేసి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాయి నాణ్యమైన విద్య మా పాఠశాలలో ఉన్నది కాబట్టి మా పాఠశాలలో కి విద్యార్థులను పంపించండి అని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు, ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరిపూర నాగభూషణం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సముద్రాల శ్రీలత, జడ్.పి.హెచ్.ఎస్ బీర్పూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. మూర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, పూజారి (పంతులు) గంధం రమేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బి. స్వరూప, బి .లలిత, బి.మోనిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానవత దృక్పథంతో స్పందించిన మానవతవాదులు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పొలాస అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ హాస్టల్ లో 2008 నుండి వంట మనిషిగా పనిచేస్తున్న కట్కం లక్ష్మణ్ కొన్ని రోజుల క్రితం జగిత్యాల నుండి పొలాస కు వచ్చే మార్గం లో బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురవడంతో తలకు బలంగా గాయాలయ్యాయి. మెదడులో రక్తం గడ్డ కట్టింది కుడి కన్ను కింద బోన్ విరిగి కన్ను కంటిచూపు కూడా పోవడంతో కరీంనగర్ ప్రైవేట్ దవాఖాన లో చేర్పించారు.చికిత్స కు రోజుకు 80,000 ఖర్చు కాగా ఆర్థిక స్తోమత లేనందున లక్ష్మణ్ ను హైదరాబాద్ నిమ్స్ లో చేర్పించారు .విషయం తెలుసుకున్న టాసా బోయపోతు రాజశేఖర్ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి బాధిత కుటుంబానికి ఒక్క లక్ష నలభై ఒక్క వేయిలా రూపాయలను పొలాస ఏడిఆర్ శ్రీలత చేతుల మీదగా బాధిత కుటుంబానికి అందించారు. బోయపోతు రాజశేఖర్ పెట్టిన పోస్ట్ కి స్పందించిన మిత్రులకు ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు పంపిన ప్రతీ ఒక్కరికి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా సహాయం అందించాలనుకున్న దాతలు 9963151785 నెంబర్ కి ఫోన్పే ద్వారా కానీ గూగుల్ పే ద్వారా కానీ సహాయం అందించగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఆర్ఎస్ టీచింగా స్టాఫ్‌నాన్ టీచింగా స్టాఫ్ పాల్గొన్నారు.



# కార్మికుల క్షేమం కోసమే వైద్య పరీక్షలు

**◉మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:
మున్సిపల్ కార్మికులు, మహిళా సంఘాలు సభ్యుల సంక్షేమం కోసమే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు,100రోజుల ప్రణాళికలో భాగంగా..మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా బిల్డింగ్ లో మహిళా సంఘ సభ్యులకు,పారిశుద్ధ్య మహిళా కార్మికులకు శుక్రవారం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉద్దేశించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య సేవల్లో భాగంగా.. అర్బన్ హెల్త్ కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వాణీ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్ రెడ్డిల ఆధ్వర్యంలో కార్మికులకు,మహిళలకు అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు.హెల్త్ క్యాంప్‌ను మున్సిపల్ కమిషనర్ మోహన్ పర్యవేక్షి ంచిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని,ప్రజలు తమ ఆరోగ్యం పట్ల నిర్ల క్ష్యం చేయకుండా,ప్రభుత్వ వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ హెల్త్ క్యాంప్‌లను ఏర్పాటు చేశామన్నారు.ఉచిత వైద్య




పరీక్షల్లో భాగంగా,సాధారణ వైద్య పరీక్షలతో పాటు,రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు.అలాగే అన్ని రకాల రక్త పరీక్షలు రక్తహీనత,కొలెస్ట్రాల్, మూత్రపిండాల పనితీరు,కాలేయ పనితీరుతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను గుర్తించడానికి అవసరమైన రక్త పరీక్షలు నిర్వహిం చారు.వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను రోగులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,టిఎంసి సోమిడి శివ,ముజీబ్,మహిళా సంఘం సభ్యులు,పారిశుద్ధ్య మహిళ కార్మికులు, మెడికల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి సదస్సుకు అనూహ్య స్పందన

**▸కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం అన్నారు.పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం భూభారతి రెవెన్యూ సాదస్సు ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా పట్టణంలో నెలకొన్న భూ సమస్యల గూర్చి భూ యజమానులు తహసీల్దార్ శ్రీనివాస్ కు దరఖాస్తు లు అందచేశారు.ఈకార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల హన్మండ్లు, హనుమంతు,యామ రాజయ్య, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్, బొడ్ల ఆనంద్,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల శాఖ కార్యవర్గం నియామకం

మెట్ పల్లి,ప్రభాతవార్త:
భారతీయ జనతా పార్టీ మెటుపల్లి మండల శాఖ కార్యవర్గాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు ఆదేశాల మేరకు, బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియమించడం జరిగిందని శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. కార్యవర్గంలో భాగంగా.. ఉపాధ్యక్షులు గంట రాజేశ్వర్, నలిమెల నర్సింహారెడ్డి, గాజవేని మహేష్,చింతకుంట దేవేందర్, అల్లూరి అనిల్. ప్రధాన కార్యదర్శి జంగిటి శ్రీధర్,మారు జనార్ధన్ రెడ్డి, మేడిచెల్మెల రవీందర్. కార్యదర్శి ఏలేటి శ్రీనివాస్, గుగ్లావత్ రమేష్,భోగ వందన, బొందకాడి రాజేందర్.కోశాధికారి తెడ్డు రజి కార్యవర్గ సభ్యులు పల్లికొండ అరవింద్,కనుక భూమేష్,గడ్డం మహేష్,రాపర్తి లక్ష్మీ నారాయణ, కురుమశెట్టి గణేష్,జంగిటి నరేష్, నాగెల్లి సంజీవ్,ముస్కు సంజీవ్, సురుకంటి మహేందర్,జక్కుల గణేష్,బత్తుల రమేష్,పులేటి నవీన్,మారుశెట్టి మనోజ్,మొండి భూమేష్,రాజారపు ప్రవీణ్,మాదం గంగాధర్,బండి ప్రమోద్,మర్రి నితీన్,బింగి నటరాజ్,నల్ల చిన్నరాజరెడ్డి,జెల్ల ఉపేందర్, జుంగుల రవి,నూతుల కమలాకర్రెడ్డి,బొబ్బిలి శరత్, వేముల రాజమోహన్ రెడ్డి,నేరెళ్ళ జలపతి,అన్నారపు గంగారాం, కొమ్ముల పెల్లి జలంధర్,గుగ్గావత్ ప్రకాశ నాయక్,బానావత్ స్వామిలాల్,బద్దం కుమార్ లను నియమించినట్లు,వీరి నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని బీజేపీ మండల అధ్యక్షులు కొమ్ముల రాజ పాల్ రెడ్డి పేర్కొన్నారు.

## విమాన ప్రమాదం బాధాకరం

**■కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా**



మెట్‌పల్లి అర్బన్,ప్రభాత వార్త:
గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదం చాలా బాధాకరమైన విషయం అని మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా అన్నారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. విమాన ప్రమాద ఘటనలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం, అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందజేయాలని అవసరమైతే వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరారు.

## నూతన విశ్వబ్రాహ్మణ మండల కార్యవర్గం

మల్లాపూర్ ,ప్రభాతవార్త:



అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర చారి ఆధ్వర్యంలో అధికారికంగా నూతన విశ్వబ్రాహ్మణ మల్లాపూర్ మండల కమిటీని శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షునిగా మానాల నాగయ్య చారి, ప్రధాన కార్యదర్శిగా కుషన్ పల్లి రజనీకాంత్ చారి , కోశాధికారిగా సంకోజి చంద్రశేఖర్ చారి లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ పరిషత్ జిల్లాఉపాధ్యక్షులు పదాల నరేష్ చారి, జిల్లాకోశాధికారి వెల్లి శ్రీకాంతాచారి, మల్లాపూర్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దొంతి సుభాష్ చారి,కోశాధికారి పిప్పోజి నర్సయ్య చారి,సభ్యులు పొలాస రాజన్నచారి, సంకోజి రాజేందర్ చారి,మండల విశ్వబ్రాహ్మణ సభ్యులు పాల్గొన్నారు.


## నూతన విశ్వబ్రాహ్మణ మండల కార్యవర్గం

మల్లాపూర్ ,ప్రభాతవార్త:



అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర చారి ఆధ్వర్యంలో అధికారికంగా నూతన విశ్వబ్రాహ్మణ మల్లాపూర్ మండల కమిటీని శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షునిగా మానాల నాగయ్య చారి, ప్రధాన కార్యదర్శిగా కుషన్ పల్లి రజనీకాంత్ చారి , కోశాధికారిగా సంకోజి చంద్రశేఖర్ చారి లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ పరిషత్ జిల్లాఉపాధ్యక్షులు పదాల నరేష్ చారి, జిల్లాకోశాధికారి వెల్లి శ్రీకాంతాచారి, మల్లాపూర్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దొంతి సుభాష్ చారి,కోశాధికారి పిప్పోజి నర్సయ్య చారి,సభ్యులు పొలాస రాజన్నచారి, సంకోజి రాజేందర్ చారి,మండల విశ్వబ్రాహ్మణ సభ్యులు పాల్గొన్నారు.


## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

మల్లాపూర్ ,ప్రభాతవార్త:




బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని హుస్సేన్ నగర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి రాము విద్యార్థులచే అక్షరాలు దిద్దించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని సుశిక్షి తులైన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు.మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని విద్య లభిస్తుందని,విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి సర్కారు బడిలోనే జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ప్రవీణ, కీర్తన, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ ప్రమీల మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**◉రూ.10 వేల నగదు అపహరణ**

ప్రభాతవార్త కోనరావుపేట:



తాళం వేసిన ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డ సంఘటన కోనరావుపేట మండలంలోని కనగర్తి లో చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన వంగపల్లి శంకర్ ఇటీవల తన భార్య మృతి చెందడంతో ఇంటికి తాళం వేసి తన సోదరుని ఇంట్లో ఉంటున్నారు.ఈ క్రమంలో రాత్రి గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి బీరువాలోని రూ.10 వేలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై ప్రశాంత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పోలీస్ జాగిలాలతో పరిసరాలను తనిఖీ చేయించారు. క్లూస్ టీం ఫింగర్ ప్రింట్, వివరాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:
అల్లూరులో చెరువులో ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. అల్లూరు గ్రామం గంగిరెడ్లవాడకు చెందిన ఆవుల కొమురయ్య పశువులను మేపుకుంటూ చెరువులోకి దిగాడు. ప్రమాదవ శాత్తు అందులో పడి ఊపిరాడక మృతి చెందాడు. మృతుడికి నలుగురు సంతానం కాగా, మృతుడి కొడుకు ఆవుల రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గోదావరిఖని సీఐ ఎన్.ప్రసాదరావు తెలిపారు.

# అట్టహాసంగా సాముహిక అక్షరాభ్యాసం బడిబాట ర్యాలీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా శుక్రవారం గంభీరావుపేట మండలం గజ సింగవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం అట్టహాసంగా జరిగింది. ఒకటవ తరగతి విద్యార్థులకు గ్రామ అభివృద్ధి కమిటీ, పాఠశాల అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాలలో సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు. చేపట్టడం జరిగింది. ముఖ్యఅతిథిలు మండల విద్యాధికారి గంగారాం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మారుపాక బాల ఎల్లయ్య, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు సోమిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం గ్రామస్తుల చేతుల మీదనే ఉందనీ, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత వారిదే అన్నారు. ప్రవేట్ పాఠశాలకు మెరుగుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తుందని బడిబాట ర్యాలీ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. ఈ సంవత్సరం ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించడం మంచి పరిణామం అన్నారు.



అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కిష్టయ్య, ఉపాధ్యక్షులు సతీష్, శంకర్ రెడ్డి, చంద్రమోలి, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కిషన్, ఉపాధ్యక్షులు ఎలేందర్, పాఠశాల ఉపాధ్యాయులు పాశం తిరుపతి రెడ్డి, ఎర్ర సత్యనారాయణ, ఎర్ర అంజయ్య, అంగన్వాడీ టీచర్ మంగ లతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ యూనిఫామ్ పంపిణీ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చందన పేట 12 వ వార్డులో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ బుక్స్ ను మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్ అందజేశారు. చంద్రంపేట ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అక్షరాభ్యాసం, స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ప్రవేట్ కార్పొరేట్ పాఠశాల దీటుగా అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. పిల్లలందరూ కూడా ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వం



స్కూళ్లలో అన్ని సౌకర్యాలతో పాటు మంచి విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్ ,పద్మజ , పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ , వార్డ ప్రధాన కార్యదర్శి నాగభూషణం , జిల్లా ఎస్సీ సెల్ కో కన్వీనర్ కత్తెరపాక ఎల్లయ్య , టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలంలోని ప్రాథమిక పాఠశాల కందికట్కూర్ లో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సామూహిక అక్షం ాబ్యాస కార్యక్రమం నిర్వ హించారు. మండల విద్యాశాఖ అధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలనీ సూచించారు. ప్రైవేటు పాఠశాలలతో పోటీగా ప్రభుత్వ పాఠశాలలు నడపాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్చాలని వేడుకున్నారు. పాఠశాలలో నూతనంగా 15 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్ర ్మంలోప్రధానోపాధ్యాయులు పావని, బద్దం రవీందర్ రెడ్డి, చైర్మన్ నిర్మల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్యపుస్తకాలు,దుస్తులు పంపిణీ

*తంగళ్ళపల్లి ప్రభాత వార్త.*



.తంగళ్ళపల్లి మండలం గం డిలచ్చపేట గ్రామంలో ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు విద్యార్థులకు స్థానిక నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుంది అన్నారు. పాఠశాలలో అనుభవం ఉన్న ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం, కోడిగుడ్లు, రాగి జావా ఇవ్వడం జరుగుతుంది అన్నారు. సంపూర్ణ విద్య తో పాటు ఆటల, పోటీలు నిర్వహిస్తారని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ ్మ బాబు, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, స్కూల్ చైర్మన్ రిషిత, హెచ్ఎం దూస శ్రీనివాస్, ఉపాధ్యాయులు మల్లేశం, దేవదాస్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన సేవలు అందించాలి



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీ ్మరాజ్యం కోరారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గంభీరావుపేట మండలం లింగన్నపేట సెక్టార్లలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. లింగన్నపేట సెంటర్ వారీగా అంగన్వాడీ టీచర్ల యొక్క ప్రగతిని పరిశీలించారు. అలాగే మండలం లో చాలామంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని వారందరినీ నమోదు చేయించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రంలోకి రావడం వలన పిల్లలకి నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని గుర్తు చేశారు. అలాగే ప్రతిరోజు ఆయమ్మ లేదా టీచరు ఇంటి వద్దకు పిల్లల్ని తీసుకురావడం తీసుకువెళ్లడం, ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత విద్య ఆంగ్ల మాధ్యమం లో అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా పెరుగుదల పర్యవేక్షణ చేయడము శారీరక లోపాలను మానసిక లోపాలను గుర్తించడము కూడా కేంద్రాల ద్వారా జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్లు అందరూ పిల్లలని తప్పనిసరిగా నమోదు చేసి అంగన్వాడీ కేంద్రాలను ప్రగతి పథంలో తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో డి హబ్ కోఆర్డినేటర్ రోజా, డిసిపియు ప్రొటెక్షన్ అధికారి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు గీత బాల, వనజ, రజనీ, ఉమ రాణి, సునీత లు పాల్గొన్నారు.

# విమాన సంఘటన మృతులకు ఘన నివాళి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



అహ్మదాబాద్ లో విమాన సంఘటనలో మృతి చెందిన మృతులకు శుక్రవారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో ఘన నివాళులు అర్పించారు. కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించి స్థానిక అమరవీరుల స్తూపం ఎదుట మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాల పంపిణి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



మండలంలోని మద్దిమల్ల గ్రామ మండల పరిషత్ ప్రథమికోన్నత పాఠశాలలో శుక్రవారం రోజు ఏ ఎం సి డైరెక్టర్ పర్లపల్లి దేవయ్య పాఠశాల ఉపాధ్యాయులు వేణు మాధవ్, రవిలతో కలసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ ను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామ నాయకులు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు

# వీర్నపల్లి పి ఎం శ్రీ పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ వీర్నపల్లి పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం రోజు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, విద్యార్థుల నమోదు శాతం పెంచడానికి ఒక ప్రత్యేక సెల్ఫీ పాయింట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీ తుమ్మ శ్రీనివాస్ విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించి సెల్ఫీ పాయింటు ప్రారంభించారు. సెల్ఫీ పాయింట్ వల్ల విద్యార్థులు పాఠశాలకు ఉత్సాహంగా వస్తారని వారి విజయాలు జ్ఞాపకాలు ఫోటోల రూపంలో నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు పాల్గొని విజయవంతం చేశారు

## నకిలీ బాబాల అరెస్టు

### 15 లక్షల నగదు ,7 తులాల బంగారం, మూడు కార్లు స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

అమాయకుల ఆరోగ్య అవసరాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న నకిలీ బాబాలను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితుల వద్ద నుండి 15 లక్షల నగదు ఏడు తులాల బంగారం మూడు కార్లు 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు వివరాలను రూరల్ ఏసిపి కార్యాలయంలో ఏసీబీ శుభం ప్రకాష్ వెల్లడించారు. కొత్తపెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాములపల్లి కి చెందిన గజ్జి ప్రవీణ్ అనే యువకుడి తండ్రి ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కొద్ది రోజులకే తల్లి కూడా అనారోగ్యం బారిన పడడంతో ఇద్దరికీ సపర్యాలు చేస్తూ ఇంటివద్దే ఉంటున్నాడు. ఈ క్రమంలో 15 రోజుల క్రితం ఓ స్వామిజి పరిచయమై స్వామీజీ మరింత భయానికి గురి చేశాడు. మీ ఇంటి ఆవరణలో గుప్త నిధులు ఉన్నాయని వాటిని బయటకు తీయకపోతే మరింత నష్టం జరుగుతుందని భయపెట్టాడు. అసలే కుటుంబ సభ్యుల అనారోగ్యంతో బాధలో ఉన్న ప్రవీణ్ స్వామీజీ మాటలు నమ్మి అతని చెప్పినట్లు నడుచుకునేందుకు అంగీకరించాడు. ఈ క్రమంలో స్వామీజీ బంగారం బయటికి తీసేందుకు పూజలు చేయాలని వాళ్ళు దఫాలుగా 15 లక్షల నగదు వసూలు చేశారు. అప్పులు చేసి స్వామీజీకి అడిగినంత ముట్ట చెప్పిన ప్రవీణ్ తన మోసపోయినట్లు గ్రహించి కొత్తపెల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి నిందితులైన చంద్రగిరికి చెందిన ఈర్నాల రాజు అగ్రహారం కు చెందిన మిర్యాల దుర్గయ్య చీర్లవంచకు చెందిన పెనుగొండ రాజు చల్ల అజయ్ ఈర్నాల సతీష్ లు ముఠాగా ఏర్పడి ఈ తరహా నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నకిలీ స్వామీజీల పేరిట ప్రవీణ్ మోసం చేసింది వారిని గుర్తించి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి 15 లక్షల 30 వేల నగదు ఏడు తులాల బంగారం మూడు కార్లు 7 మొబైల్ ఫోన్ నెంబర్ స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన సిఐ నిరంజన్ రెడ్డి ఎస్సైలు సిబ్బందిని సిపి గౌస్ ఆలం ఏసిపి శుభం ప్రకాష్ అభినందించారు.



## ఇసుక అక్రమంగా తరలించిన ఏడుగురిపై శిక్ష ఖరారు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

శుక్రవారం రోజున కరీంనగర్ ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ ఇసుక అక్రమ రవాణా చేసిన చిగురుమామిడి మండలం నకు చెందిన ఏడుగురికి ఒక్కొక్కరికి 8 వేల రూపాయల ఫైన్ తో బాటు పనిష్మెంట్ కింద చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ చేయించి ఒక్కొక్కరి తోటి రెండు మొక్కల చొప్పున నాటించాలని తీర్పు చెప్పినట్లు చిగురుమామిడి పోలీసులు తెలిపారు. ఈ ఏడుగురు చిగురుమామిడి గవర్నమెంట్ హాస్పిటల్ లో శుక్రవారం రోజున స్వచ్ఛభారత్ చేసి ఒక్కొక్కరు రెండు రెండు మొక్కలు చిగురుమామిడి ఎస్సై సందెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాటించినట్లు వారు తెలిపారు. ఇకపై చిగురుమామిడి మండలం లో ఎవరైనా ఇసుక అక్రమ రవాణ చేసినట్టు అయితే అట్టి వారిని గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని ఎస్సై శ్రీనివాస్ తెలుపుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలంలోని అన్ని మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా శుక్రవారం రోజున సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ముల్కనూర్ గ్రామంలోని పీఎం శ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, రామంచ, సుందరగిరి గ్రామాలలోని మండల పరిషత్ పాఠశాలలను జిల్లా పరిశీలకులు జైపాల్ రెడ్డి , స్వదేశ్ కుమార్, నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని వారు కోరారు. విద్యార్థుల నమోదును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి పావని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శారద, ఆనంద్, శివరాం, ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.



## చోరీ కేసులో నిందితుల అరెస్టు

### 20 తులాల బంగారం 25 తులాల వెండి వస్తువులు నగదు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన సిపి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ కమిషనరేట్ లోని గంగాధర మండలం వెంకటయ్యపల్లి గ్రామంలో ఈనెల 8న జరిగిన చోరీ ఘటనలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి స్టోరీ ఇరవై తులాల బంగారం 25 తులాల వెండి నగదును స్వాధీనం చేసుకుందాం. పట్టుబడిన నిందితులను కమిషనరేట్ కేంద్రంలో మీడియా ముందు హాజరు పరిచి సిపి గౌస్ ఆలం వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన ఉప్పుగండ్ల గంగారెడ్డి ఈనెల 8న పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి గుర్తుతెలియని దుండగులు తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు ఇంటికి వచ్చిన గంగారెడ్డి చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితుల వద్ద నుండి సమాచారం సేకరించి సుమారు 33 తులాల బంగారు ఆభరణాలు 25 తులాల వెండి 25 వేల నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన స్థలంలో లభ్యమైన ఆధారాల మేరకు నిందితులను గుర్తించి గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం గంగాధర ప్రధాన రహదారిపై వాహన తనిఖీలు చేస్తుండగా చోరీ చేసిన బంగారాన్ని విక్రయించేందుకు వాహనంపై వెళ్తుండగా నిందితుడైన హేమంత్ ను అదుపులోకి తీసుకున్నారు అతన్ని విచారించగా నవీన్ అనే వ్యక్తికి కొంత బంగారాన్ని విగ్రహించినట్లు విచారణలో అంగీకరించాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు నవీన్ కూడా అదుపులోకి తీసుకొని వారిద్దరి వద్దనుండి 20 తులాల బంగారు ఆభరణాలు 20 తులాల వెండి వస్తువులు ఒక ద్విచక్ర వాహనం సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. చోరీకి పాల్పడిన నిందితుల్లో మరో ముగ్గురు పరారీలో ఉన్నారని త్వరలోనే వారిని కూడా పట్టుకుంటామని సిపి తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ చొప్పదండి ఇన్స్పెక్టర్ ప్రదీప్ ఎస్ ఐ వంశీకృష్ణ నాగరాజు సిబ్బందిని సిపి ప్రత్యేకంగా అభినందించారు.




## వెల్ నెస్ సెంటర్ ప్రారంభించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ క్లబ్ లో సభ్యుల ఆరోగ్య పరీక్షల కోసం వెల్ నెస్ సెంటర్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్, క్లబ్ ఛైర్ పర్సన్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ క్లబ్ సభ్యులు వెల్ నెస్ సెంటర్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. సభ్యుల వైద్య పరీక్షల కోసం ఉదయం, సాయంత్రం వేళల్లో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ లో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ క్లబ్ కార్యదర్శి గంప వెంకట్, సంయుక్త కార్యదర్శి మనోహర్ రావు, కోశాధికారి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



## స్థానిక సమరానికి సమాయత్తం..

### మాబ్ ఆపరేషన్ డ్రిల్‌పై పోలీసులకు శిక్షణ ..

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కమీషనరేట్ పరిధిలోని ఆర్మ్డ్ రిజర్వ్ , క్విక్ రియాక్షన్ టీం పోలీసు సిబ్బందికి "మాబ్ ఆపరేషన్ డ్రిల్" పై సమగ్ర శిక్షణ నిర్వహించినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు అల్లరి మూకలను సమర్థవంతంగా చెదరగొట్టడానికి పోలీ సులు నిర్వర్తించాల్సిన విధులను అభ్యాసం చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.కరీంనగర్ బైపాస్ రోడ్డులోని కమీషనరేట్ శిక్షణ కేంద్రంలో శుక్రవారం ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా లాఠీ డ్రిల్, గ్యాస్ గన్ పేల్చే విధానం, ఫైరింగ్ తదితర అంశాలపై శిక్షణ అందించారు. వివిధ పరిస్థితుల్లో అల్లరి మూకలు గుంపులుగా ఏర్పడినప్పుడు వారిని ఎలా చెదరగొట్టాలి అనే అంశంపై ఈ శిక్షణలో ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, అల్లరి మూకలను చెదరగొట్టడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఉండాలని, అదే సమయంలో స్వీయ రక్షణను పాటిస్తూ విధులు నిర్వర్తి ంచాలని సూచించారు. మాబ్‌ను చెదరగొట్టే సమయంలో లాఠీఛార్జ్ చేయ వలసి వస్తే పాటించవలసిన డ్రిల్‌ను సాధన చేశామన్నారు. స్మోక్ గన్ ఫైరింగ్ , వజ్ర వాహనాన్ని వినియోగించడం వంటి అంశాలపై కూడా శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రజనీకాంత్, జానీమియా, కుమారస్వామి , శ్రీధర్ రెడ్డితో పాటు ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.



## సుందరగిరి చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు

### గ్రామ తాజా మాజీ సర్పంచ్ సహకారంతో తతంగం ?

### మట్టి తరలింపుపై అధికారుల మౌనం వెనుక అంతరార్థం ?

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ ఊర చెరువు నుండి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండానే చెరువు లోని మట్టిని దర్జాగా ఓ తారు రోడ్డు పనుల కోసం కాంట్రాక్టర్ యాథేచ్ఛగా టిప్పర్లు, జేసీబి సాయంతో వందలాది ట్రిప్పుల మట్టిని శుక్రవారం రోజున తరలించారు. ఇట్టి విషయం పై పంచాయతీ కార్యదర్శిని ఇతర అధికారులను ప్రభాత వార్త వివరణ కోరగా ఓ బడా నాయకుడి ఆదేశాల మేరకు మట్టి తరలిస్తున్నట్లు, ఇందులో తాము ఏమి చేయలేము అని, అది ఇరిగేషన్ శాఖ వాళ్ళు చూసుకోవాల్సిన పని అని అంటున్నారు. సదరు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యాంగా చెరువులోని మట్టి తీయడం వెనుక ఉన్న ఆ బలమైన నాయకుడు ఎవరని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. తమ గ్రామ చెరువు లోని మట్టిని ఇలా వ్యాపారం చేస్తుంటే చూస్తూ ఊరుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ అక్కడే ఉండడం గమనార్హం. గ్రామం లో ఒక్క మట్టి లోడ్ ట్రాక్టర్ దొరికితే వదలని అన్ని శాఖల అధికారులు చెరువు మట్టి తరలింపు విషయం లో ఎందుకు మౌనం వహిస్తున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు



# పారిశుధ్యంను మరింత మెరుగుపరచాలి

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:**

నగర పారిశుధ్యంను మరింత మెరుపరిచి,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా తగిన చర్యలు తీస్కుంటామని నగరపాలక సంస్థ నూతన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నూతన కమీషనర్ గా ప్రఫుల్ దేశాయ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బదిలి పై వెల్లిన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ,నూతన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ కి తన బాధ్యతలను అప్పగించి... పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాస, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇతర పథకాలు నగర ప్రజలకు అందేలా పరిపాలన బాధ్యలు చేపడుతామని తెలిపారు. అంతేకాకుండా నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి నగర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. స్మార్ట్ సిటి ప్రాజెక్టు అభివృద్ధి పనులతో పాటు ఇతర గ్రాంట్స్ అభివృద్ధి పనుల్లో ఎలాంటి గ్యాప్స్ ఉన్న పూర్తి చేసి అందులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరపాలక సంస్థ లో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, బర్త్ డెత్ సెక్షన్లలో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. నగరపాలక సంస్థ ఆదాయ మార్గాల పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రెవెన్యూ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్లు, హౌజ్ పర్మిషన్ల పై కూడ దృష్టి పెడతామని తెలిపారు. ప్రధానంగా విలీన గ్రామాల సమస్యలపై ప్రధాన దృష్టి పెట్టి ప్రణాళిక ప్రకారం ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. విలీన గ్రామాల డివిజన్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. నగరంలో అక్రమకట్టడాలు ఉంటే టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా మున్సిపల్ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి... పత్రాలను పరిశీలించి అనంతరం చర్యలు తీస్కుంటామని తెలిపారు. నగరంలో అండర్ అసెస్మెంట్ల పై స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి... గ్యాప్స్ పూర్తి చేస్తామని తెలిపారు. గతంలోనే సుడాలో నూతన మస్టర్ ప్లాన్ తయారు చేశామని వచ్చే 50 సంవత్సరాలకు అనువుగా నూతన మస్టర్ ప్లాన్ ప్రకారం నగరాన్ని అభివృద్ధి చేయడంలో ముందుకు సాగుతామని తెలిపారు. నగర పారిశుధ్యంను మరింత మెరుగు పరుస్తామన్నారు. నగర ప్రజలు కూడ చెత్తను పరిసరాల్లో వేయకుండా చెత్త బుట్టలు ఉన్నచోట వేయాలని పిలుపు నిచ్చారు. ఇంట్లో చెత్తను తడి పొడిగా వేరు చేయాలని అన్నారు. నగరపాలక సంస్థ కు సవాల్ గా మారిన డంపింగ్ యార్డు సమస్య పై ప్రధాన దృష్టి పెట్టి... స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో చర్చించి... సమస్యను ప్రభుత్వ దృష్టికి తీస్కెల్లి... శాశ్వత పరిష్కారం కోసం ఆలోచన చేస్తామన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ డీలిమిటేషన్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి... మేజర్ సమస్యలు ఉన్న చోట్లను స్వయంగా విజిట్ చేసి డి లిమిటేషన్ చేస్తామన్నారు. హౌజ్ నెంబర్ల ప్రకారం డి లిమిటేషన్ లో ఎలాంటి సమస్యలు ఉన్నా రూల్స్ ప్రకారం వాటిని ప్రరిష్కరించి డి లిమిటేషన్ చేస్తామని తెలిపారు. ఏ కమ్యూనిటికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సాధ్యమైనంత వరకు 100 శాతం డి లిమిటేషన్ ను పారదర్శకంగా చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చిన అభ్యంతరాలను డివిజన్ల వారిగా పరిశీలించి ఫీల్డ్ విజిట్ ద్వారా అభ్యంతరాలు ఇచ్చిన వారిని పిలిచి చూపిస్తామని తెలిపారు. డి లిమిటేషన్ ప్రక్రియలో ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీస్కుంటామని తెలిపారు. నగరపాలక సంస్థ పరిపాలన పరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సేవలు అందిస్తామని తెలిపారు. నగరపాలక సంస్థను అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు అందే సేవలు పూర్తి స్థాయిలో అందించేలా చర్యలు తీస్కుంటామని తెలిపారు. ప్రధానంగా పారిశుధ్యంలో సమూల మార్పులు తెచ్చి... పరిశుభ్రమైన నగరాన్ని ప్రజలకు అందించేలా చర్యలు తీస్కుంటామని తెలిపారు. నగరంలో పచ్చదనాన్ని మరింత పెంచి గ్రీన్ సిటిగా మార్చేందుకు తగిన చర్యలు తీస్కుంటామని తెలిపారు.



## మహిళ సంక్షేమమే "శుక్రవారం సభ" ధ్యేయం

**6 యేండ్ల లోపు వారిని అంగన్వాడీల్లో చేర్పించాలి**

**మహిళలందరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

మహిళల సంక్షేమమే శుక్రవారం సభ ప్రధాన ధ్యేయమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని దుర్గమ్మగడ్డ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తారన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. 3 నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రత్యేక క్యాంపుల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. మహిళలందరూ ఈ పరీక్షలు చేయించుకుని, ఇక్కడ అందించే ఉచిత మందులు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు ప్రతి నెలా నమోదు చేసి శుక్రవారం సభలో ప్రజలకు వినిపిస్తున్నామని అన్నారు. తద్వారా వారి ఆరోగ్య స్థితిగతులను వివరిస్తున్నామని తెలిపారు.ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని, అనవసరంగా డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. తానూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే జన్మించానని తెలిపారు. శుక్రవారం సభలో అవగాహన ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని వెల్లడించారు.అనంతరం దుర్గమ్మ గడ్డ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు కోడిగుడ్డు బిర్యానీతో మధ్యాహ్నం భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి,జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, వైద్యాధికారులు సనా, సూపర్వైజర్ రేణుక, ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## కేంద్ర బృందం పర్యటన

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

జల్ జీవన్ మిషన్ పథకం అమలు పర్యవేక్షణలో భాగంగా సెంట్రల్ వాటర్ కమిషన్ పరిధిలోని కేంద్ర నోడల్ అధికారుల బృందం ఇందిరమ్మ ప్రధాన వరద కాలువ, మధ్య మానేరు కాలువలు, ఉపకాల్వలను గురువారం తనిఖీ చేసింది.సెంట్రల్ వాటర్ కమిషన్ సంయుక్త కార్యదర్శి సింతల్ రాజన్ చొక్కలింగం ఆధ్వర్యంలోని ఈ కేంద్ర అధికారుల బృందం శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమైంది.జిల్లాలో నీటిపారుదల పనులకు సంబంధించి గతంలో కేంద్రం మంజూరు చేసిన నిధులతో పూర్తిచేసిన పలు పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ప్రధాన వరద కాలువ, మధ్య మానేరు జలాశయ కుడి ఎడమ కాలువల వ్యయం, నీటి నిల్వ సామర్థం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు సంబంధించిన విషయాలను నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి పి టి



ద్వారా కేంద్ర బృందానికి వివరించారు. 92 శాతం ఇందిరమ్మ వరద కాలువ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కాలువ ద్వారా 21 వేల 192 హెక్టార్లకు సాగునీరు అందుతుందని తెలిపారు.భూ సేకరణలో ఇబ్బందుల వలన కొంతమేర పనులు పెండింగ్లో ఉన్నాయని, ఇందుకు సుమారు 300 కోట్లు రూపాయలు నిధులు అవసరమవుతాయని అధికారులు వెల్లడించారు. ఈ నిధులు కేటాయిస్తే కాలువ 100శాతం పూర్తయి మరింతమంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని బృందానికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు మాట్లాడుతూ నీటిపారుదల ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులకు సంబంధించిన పూర్తి నివేదికను కేంద్రానికి అందజేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో కేంద్ర బృందం సభ్యుడు సుధీర్ కుమార్, ఈఈ ధీరజ్ సింఘాల్, సూపరింటెండెంట్ ఇంజనీర్ సుమతీ దేవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగన్, ఎస్.ఇ పెద్ది రమేష్, ఏఈ లు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## రామకృష్ణ కాలనీ లో అక్షరాభ్యాసం... పాల్గొన్న డి. ఈ. ఓ

**జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం మొండయ్య..**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య ముఖ్యఅతిథిగా



పాల్గొని విద్యార్థుల చేత ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమక్షంలో సరస్వతి మాత గుడిలో పూజ నిర్వహించి అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దీనివీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంలో విద్యాశాఖ ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఉన్నతమైన విలువలు కలిగి ఉంటూన్నారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గొప్ప అవకాశాలు ఉంటున్నాయి గ్రామస్తులు సహకారంతో పాఠశాల విద్యార్థుల సంఖ్య మరింత పెంచాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నతమైన విద్యను అందించడానికి మేము మీ గ్రామానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లీ. మహేశ్వర్,గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మన్ రవీందర్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శి. శ్రీనివాస్ బిదిదీవీ కృపారాణి చైల్డ్ సంరక్షణ కోఆర్డినేటర్ సంపత్,పాఠశాల చైర్మన్ పురం లక్షి ్మ, గ్రామ ప్రముఖులు ప్రణీత్ రెడ్డి , గుజ్జుల తిరుపతి రెడ్డి,మాచర్ల అంజయ్య గౌడ్, దావు సంపత్ రెడ్డి, సంగుపట్ల మల్లేశం, ఎడ్ల భూంరెడ్డి, ఉపాధ్యాయులు శి.తిరుపతి, లక్ష ్మణ్ రెడ్డి, సత్యనారాయణ, లక్షి ్మ , మారుతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బడిబాట విసిడి ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి "విద్యావాహినిబడిబాట పాట" పేరుతో రూపొందించిన వి.సి.డి ని కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ పాటను కాందూరి వెంకటేశ్వర్లు రచించగా, కేబి శర్మ సంగీతం సమకూర్చారు. కార్యక్రమంలో గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, తెలుగు ఉపాధ్యాయుడు నంది శ్రీనివాస్ ఉన్నారు.




# అభివృద్ధికి చేయుత.. కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి, బిఆర్ఎస్ నేతలు..

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులైన బిఆర్ఎస్, బిజెపి నాయకులు అభివృద్ధిని చేయుత నివ్వడానికి కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా వస్తున్నట్లు గురువారం రాత్రి ప్రకటించారు. హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బిజెపి నేతలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ దళితులను మోసం చేసిన బిఆర్ఎస్ నేత కౌశిక్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను విస్మరించి, నియోజకవర్గాన్ని విస్మరించి, ఆయన సొంత పనులలో నిమగ్నమయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఆకాంక్షించి, బిఆర్ఎస్, బిజెపి పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రణవ్ అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, అసందర్భంగా మాటలు తూలుతున్నారని, చూస్తు ఊరుకోలేమని ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై కేసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత మాట్లాడిన మాటల్లో ఆ దయ్యాలలో ఒకరు కౌశిక్‌రెడ్డి అని ప్రణవ్ దుయ్యబట్టారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ముఖ్యమంత్రితో మాట్లాడేటప్పుడు ప్రోటోకల్ నియమ నిబంధనలకు లోబడి మాట్లాడలే తప్ప.. రోడ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటున్నాయని, ఓపిక హద్దు దాటుతున్నాయని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో క్రమశిక్షణ కల్గిన కాంగ్రెస్ నాయకులు ఇంతకాలం సంయమనం పాటించారని ఇంకోసారి ఇలా అనుచిత వ్యాఖ్యలు మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులను గ్రామాలలో తిరగనివ్వబోమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ హెచ్చరించారు. నియోజకవర్గంలోని జమ్మికుంట, కమలాపూర్ మండలాల నుండి వందకు పైగా మాజీ ఎంపిటిసిలు, పలువురు నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారని, వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. అనాడు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి వెనక్కు తీసుకెళ్లారని కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విచారణకు కేసిఆర్ హజరైతే కేటిఆర్ ఎందుకు ఆగమాగం అవుతున్నాడని తమ తప్పులు కప్పి పుచ్చుకోవడానికి ఇలాంటి హైరాన మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నేత ప్రణవ్ ఎద్దేవ చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. స్వయాన కేసిఆర్ కడుపున పుట్టిన కవిత చెప్పినట్టుగా కేసిఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని, ఎప్పుడు కేసిఆర్ చుట్టూ తిరిగే కౌశిక్‌రెడ్డి పెద్ద దయ్యం అని ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. కౌశిక్‌రెడ్డి రీల్స్ చేయడం మానేసి, రియల్ లైఫ్‌లోకి రావాలని హుజురాబాద్ నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని ఒడితల ప్రణవ్ సూచించారు. బ్లాక్ మెయిల్, చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. త్వరలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన అన్నారు. మాయమాటలు మానుకోని, నియోజకవర్గ ప్రజలను మోసగించడం మంచిదికాదని, ఇప్పటికైన ప్రజల సమస్యలు పట్టించుకోవాలని కాంగ్రెస్ నేత ప్రణవ్ ఈ సందర్భంగా హితబోద చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జమ్మికుంట మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్, మొలుగూరి సదయ్య, పాతకాల అనిల్‌లతో పాటు పలు మండలాల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కరీంనగర్-తిరుపతికి ప్రత్యేక రైలుకు కృషి చేసిన మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు తెలిపిన ఒడితల ప్రణవ్

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ పాత జిల్లా పరిధి నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల కోరిక మేరకు ఇప్పటికే వారానికి రెండు రోజులు నడుస్తున్న కరీంనగర్-తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు అదనంగా మరో ప్రత్యేక రైలు బండిని ప్రతి వారం ఆది, సోమ వారాలలో కరీంనగర్ - తిరుపతి, తిరుపతి - కరీంనగర్ నడపడానికి సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నతాధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఈ రైలుకు ప్రత్యేకంగా కృషి చేసిన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంత ప్రయాణికుల భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, సుదీర ప్రాంతాలకు వెళ్లే క్రమంలో ప్రజల సౌకర్యార్థం కరీంనగర్ - తిరుపతికి వెళ్లే ప్రత్యేక ట్రైన్ సదుపాయాన్ని వారినికి రెండు సార్లు నడిచేలా కేంద్ర రైల్వే శాఖ మంత్రికి, ఉన్నతాధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణమి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్‌కు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల పక్షాన ఒడితల ప్రణవ్ ధన్యావాదాలు తెలిపారు. గతంలో పొన్నం ప్రభాకర్ ఎంపిగా ఉన్న సమయంలో జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి పొన్నం ప్రభాకర్ కృషి చేసారని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలో ఉన్నప్పుడు జమ్మికుంట రైల్వే స్టేషన్‌గా మార్చి ఆధునీకరణ చేసారని ప్రణవ్ అన్నారు. ప్రస్తుతం ఉన్న బండి సంజయ్ కుమార్, జమ్మికుంట, బిజిగిరి షరీఫ్, ఉప్పల్ అభివృద్ధికి ఆధునీకరణకు తగినన్ని నిధులు తీసుకురావాలని, అలాగే జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో మరిన్ని రైళ్లు అగేవిదంగా ఎంపి, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ప్రణవ్ కృతజ్ఞత తెలిపారు.



## పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యార్థుల 20 శాతం బస్సు పాస్ చార్జీలను వెంటనే తగ్గించుకోవాలని ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ అన్నారు. ఆర్టీసీ అధికారులకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా రవాణాలో ప్రయాణిస్తూ చదువుకునే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడం సరికాదని అన్నారు. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు ఆకాశాన్ని అంటుతున్నాయని, మళ్ళీ చార్జీలను పెంచాలని చూడటం, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం వేంనని అన్నారు. ఫ్రీ బస్ కారణంగా సరిపడ బస్సులు లేక విద్యార్థులు తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఫుట్ బోర్డ్ ప్రయాణం చేస్తున్నారు. విద్యార్థులకు సరిపడ బస్సులు నడపడం చేతకానీ అధికారులు బస్ పాస్ చార్జీలు మాత్రం పెంచడానికి సిద్ధం అవుతున్నారని అన్నారు. ఫ్రీ బస్సు హామీ కారణంగా వస్తున్న నష్టాన్ని భర్తీ చేయటానికే విద్యార్థుల మీద భారం మోపుతోందని అన్నారు. బస్సు పాసు చార్జీలు తగ్గించకపోతే ఆందోళనలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, ఆర్యన్, వినయ్, రాకేష్, తేజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీ కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపాలిటి లో పనిచేసే కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కార్మికులకు వైద్యాధికారులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. పలువురికి వైద్య పరీక్షల అనంతరం పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఏఈ సాంబరాజు, రషీద్, వైద్య సిబ్బంది విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లాలి ఆరోగ్యమే.. ఇంటికి రక్ష.. మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిడిఎంఏల ఆధేశాల మేరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మహిళలకు, పారిశుద్య కార్మికులకు ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు. శుక్రవారం హెల్త్ క్యాంపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటి డిఎంఆండ్‌హెచ్‌వో చందు, జిల్లా హెల్త్ ఎడ్యూకేటర్ ప్రతాప్, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ శ్రీవాణిలు ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. ఈ సందర్భంగా కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి మహిళ, పారిశుద్య కార్మికులు వైద్య పరీక్షలు చేసుకోవాలని, ఉచితంగా మందులు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ క్యాంపు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పెద్ద పెద్ద పట్టణంలోని ఆసుపత్రులలో వేలాది రూపాయలు వెచ్చించి, ఓపికగా ఎలా ఉంటారో.. మహిళలు, పారిశుద్య కార్మికులు ఓపికగా ఉంటూ సాయంత్రం వరకు వైద్యులను సంప్రదించి, మందులు తీసుకోవాలన్నారు. మన ఆరోగ్యం కోసం మనం ఓపికగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆధేశాల మేరకు ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు కమీషనర్ అయాజ్ తెలిపారు. సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందును మహిళలు ముందుగానే వైద్య పరీక్షలు అందరూ చేసుకుని, మందులు తీసుకోవాలన్నారు. వైద్య పరీక్షలు కార్పోరేట్ ఆసుపత్రులలో చేసుకుంటూ 7000-8000 అవుతాయని ఇక్కడ ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇల్లాలి ఆరోగ్యమే ఆ ఇంటికి రక్షణ అని, మహిళలు ఇంటి పనులపై ధ్యాస పెట్టి ఆరోగ్యంపై ఎటువంటి ఆలోచన చేయరని, ఇది ఒక మంచి అవకాశం అని కమీషనర్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఎంఆండ్‌హెచ్‌వో చందు మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళలను దృష్టిలో పెట్టుకుని, మహిళ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే వ్యాధులను ముందుగా గుర్తించి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలో అధిక మరణాలు రొమ్ము క్యాన్సర్, ఎముకల క్యాన్సర్‌ల ద్వారానే సంబవిస్తున్నాయన్నారు. చిన్న గాయం ఉన్న ముందుగా గుర్తించి వైద్య పరీక్షలు చేసి పెద్ద వ్యాధుల భారినపడకుండా వైద్యం తీసుకోవాలని ఆయన అన్నారు. వైద్యుల వద్ద ఎలాంటి మొహమాటం లేకుండా అన్ని వ్యాధుల గురించి తెలిపి వైద్యం చేయించుకోవాలన్నారు. గర్భాశయం, నెలసరి రాకపోవడం వంటివి అన్ని సూక్ష్యంగా తెలిపాలన్నారు. మహిళల ఆరోగ్యం ఇంటికే రక్షణ అని వ్యాధి వచ్చినప్పుడు బాధపడడం కంటే వ్యాధిని ముందుగానే పసిగట్టే విధంగా వైద్యం చేయించుకోవడం ఉత్తమమని డిప్యూటి డిఎంఆండ్‌హెచ్‌వో చందు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ చందన, వైద్యులు హిమబిందు, మహోన్నతపటేల్, కంటి వైద్యులు జలధర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ రచన, అరుణ, మెప్మా సిఎల్ఆర్పీలు మంజుల, జ్యోతి, ఎఏఎన్ఎంలు రజిత, మంజుల, రాధ, సాజిద, కవితలతో పాటు మెప్మా ఆర్పిలు, ఆశ కార్యకర్తలు, పారిశుద్య కార్మికులు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



# దశలవారి ఆందోళనలకు సిద్ధమవుతున్న టిబిజికెఎస్ : టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:
సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికై దశల వారి ఆందోళనలకు టిబిజికెఎస్ సిద్ధమవుతుందని యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిపై టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో గుర్తింపు కార్మిక సంఘంగా టిబిజికెఎస్ ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. 16శాతంగా ఉన్న లాభాల వాటాను 32 శాతం వరకు పెంపు చేయించామని, కారుణ్య నియామకాల ద్వారా 16వేల మందికి ఉద్యోగాలు కల్పించామని, ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 4వేల పైచిలుకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, 1శాతం విద్యుత్ చార్జీల రద్దు, కార్మిక క్వార్టర్లకు ఎసి సౌకర్యం ఇలా 70కి పైగా హక్కులను సాధించడమే కాకుండా కోల్



ఇండియాలో లేని 18 హక్కులను సింగరేణి కార్మిక వర్గానికి సాధించిన ఘనత టిబిజికె ఎస్‌దేనని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే నాటికే సింగరేణి 5800 కోట్ల బకాయిలు ఉండేవని, తెలంగాణ రాష్ట్రంలో థర్మల్ పవర్ ప్లాంట్, బొగ్గు అమ్మకాల ద్వారా 20 వేల కోట్లు బకా యిలు పేరుకపోయాయని, మొత్తంగా 25 వేల కోట్లు బకాయిలు ఉంటే రోజు గనులపై అల్లరి చేసిన జాతీయ కార్మిక సంఘాలు ఈ ప్రభుత్వ హయాంలో 12 నెలల కాలంలోనే 13 వేలకు పైగా కోట్లు అదనంగా పేరుకపోయి మొత్తంగా 38వేల కోట్ల రూపాయలకు సింగరేణికి బకాయిలు పేరుకపోయాయని, అయినా ఒక్క రోజు కూడా ఈ జాతీయ సంఘాలు మాట్లాడకపోవడంలో అంతర్యం ఏమిటో కార్మిక వర్గం ఆలోచించాలని అన్నారు. సింగరేణి బొగ్గు గనులు సింగరేణికే కేటాయించాలని, బిఆర్ఎస్, టిబిజికెఎస్ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశాయని, కానీ ఇప్పుడున్న సంఘాలు వేలంలో పాల్గొంటాం అనడం వల్ల ప్రైవేట్ వారికి లబ్ధి చేకూర్చే ప్రయత్నం జరుగుతుందని, వీటిని అడ్డుకునే చర్యలకు కార్మికవర్గం మద్దతు పలకాలని, టిబిజికెఎస్ కార్మిక సమస్యల పరి ష్కారం గురించి దశల వారి ఆందోళనకు సిద్ధమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, నాయకులు ఐ.సత్యం, అబ్బ శ్రీనివాసరెడ్డి, వెంకటేష్, రవితేజ, శ్రీనివాస్, ఆవుల రాములు, సిరి శెట్టి రాములు, కాసిం, మోహన్, జీవన్ తదితరులున్నారు.

## నరేంద్ర మోడీ పాలనలో భారత అభివృద్ధి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



నరేంద్రమోడీ పాలన కాలం 11సంవత్సరాల శుక్రవారం నాటికి పూర్తయింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హనుమాన్ దేవస్థానం లో మొక్కలు నాటి కార్యక్రమం ప్రారంభం ప్రారంభించారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ జన్ దన్ ఖాతాలు, ఉజ్వల యోజన, ఆవాస్ యోజన, అయోష్మాన్ భారత్, జీడీపీ 10వ స్థానం నుండి 4వ స్థానానికి రావటం సర్జికల్ స్ట్రైక్, పహేల్ గమ్ లో మన మహిళ సిందూ రాన్ని దూరం చేసిన ఉగ్రవాదులు వారి దేశానికి వెళ్లకుండా ఉగ్రవాదులను మట్టికరిపించిన మన జవణులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన మన మోదీ అన్నారు ఇలాంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమలు చేసిన మోడీ పాలనా అమృత కాలం, ఈ కార్యక్రమం లో వికసిత్ భారత ఇంచార్జి ముల్కోజు వెంకటేశ్వర్లు, కో ఇంచార్జి చల్ల చంద్ర మోళి, గూడెపు జనార్దన్ రెడ్డి, కాసాగోని నిర్మల రాగుల రాజకుమార్థ్, రఫీ, జంగా రాజయ్య, కూస రాజు, గుడ్ల నరేష్, బాలకృష్ణ, శివ, బేతి కుమార్, రాజన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి ఆసుపత్రి ముందు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఏరియా ఆసుపత్రి ముందు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం 21 సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ డిస్పెన్సరీలలో రక్త పరీక్షల కిట్లు అందుబాటులో ఉంచాలని, బిపి షుగర్ అని పిఎంఈ కార్మికులను ఫిట్ ఇవ్వకుండా ఆపరాదని, పెరిగిన ధరలకు అనుగుణంగా నిమ్స్ టారిఫ్ రెట్లు పెంచాలని, కార్మికులకు అక్రమ మెడికల్ రికవరీలు ఆపాలని డిమాండ్ చేశారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ మిషన్లు, చిన్నపిల్లలకు ఇంక్యూబేటర్లు ఏర్పాటు చేయాలని, డిస్పెన్సరీ, ఏరియా ఆసుపత్రులలో ల్యాబ్ టెక్నీషియన్లు, ఎక్స్ రే టెక్నీషియన్లు, స్కావెంజర్లు ఇతర పారామెడికల్ సిబ్బందిని నియమించాలని, పేషెంట్లను రిఫరల్ చేసినప్పుడు కంపెనీ అంబులెన్స్ లో పంపించాలని అన్నారు. గతంలో వలె స్పెషలిస్ట్ డాక్టర్లను ప్రతివారం విసిటింగ్ పద్ధతిని కొనసాగించాలని, డిస్పెన్సరీలలో బెడ్ల సంఖ్యను పెంచాలని, ఎల్1 మందులు కాకుండా నాణ్యమైన మందులు సప్లై చేయాలని, రిటైర్డ్ కార్మికులకు 3 నెలలకు సరిపడా మందులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆరేపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్, తోట నరహరిరావు, ఆసరి మహేష్, ఎస్‌కె గౌస్, జెల్లా గజేంద్ర, పి.శ్రీనివాసరావు, మంగళ రామన్న, నంది నారాయణ, వంగల శివరాం రెడ్డి, దుర్గాప్రసాద్, మునుకుంట్ల రామన్న, ఈ.సాగర్, తదితరులున్నారు.

## సిఎంపిఎఫ్ జాయింట్ వర్క్‌షాప్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆర్జీ 1, 2, 3 ఏరియాలకు సంబంధించిన సిఎంపిఎఫ్ జాయింట్ వర్క్ షాప్‌ను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్స్ శ్రీహరి పచౌరీ, గోవర్ధన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ సంబంధించిన పెండిరగ్ సమస్యల పరిష్కారం కోసం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఓటు జిఎం గోపాల్ సింగ్ మాట్లాడుతూ ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ నిధి అందటంలో ఆలస్యం కాకుండా చూడాలని, పదవీ విరమణ అయిన వెంటనే సిఎంపిఎఫ్ నిధి ఉద్యోగికి త్వరిత గతిన అందేలా చూడాలని అన్నారు. పెండిరగ్ సమస్యలను త్వరిత గతిన పరిష్కారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పర్సనల్ అధికారులు హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, రవీందర్ తదితరులున్నారు.

## మరణంలోనూ ఇద్దరికి చూపు

### కొడుకు నేత్రాలను దానం చేసిన తల్లితండ్రులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్‌కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి గోషిక అశోక్ శోభారాణి దంపతుల కుమారుడు రోహిత్ (29) గురువారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మరణంలోనూ ఇద్దరికి చూపు ప్రసాదించాడు. కొడుకును కోల్పోయిన దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. తమ కొడుకు చూపును సజీవంగా ఉంచడానికి, రోహిత్ నేత్రాలను తల్లితండ్రులు దానం చేయడానికి ముందుకు వచ్చారు. గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రిలోని మార్చురిలో భద్రపరిచిన మృతుని నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి, వాటిని హైదరాబాద్‌కు తరలించారు. కొడుకు నేత్రాలను దానం చేసిన తల్లితండ్రులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, లగిశెట్టి చంద్రమోళి, మారెల్లి రాజిరెడ్డి, దేవారెడ్డి, చందు, నూతి సురేష్ తదితరులు అభినందించారు. రోహిత్ అకాల మరణం పట్ల చింతిస్తూ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు .

# పెద్దపల్లి వార్త

## జిల్లా ఎస్‌సి డిడి జార్జిరెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా ఎస్‌సి డిడి వినోద్ కుమార్‌ను జార్జిరెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు రత్న నరేష్ కలిసి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. శిథిలావస్థలో ఉన్న స్కూల్ బిల్డింగ్స్‌ను కూల్చివేసి నూతన భవనాలను నిర్మించాలని, ఆర్భాటాలతో ప్రారంభించిన నూతన మెనూను పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 5 ఏళ్ల క్రితం ఇచ్చిన బెడ్స్ తుప్పు పడుతున్నాయని, పరుపులు పూర్తిగా ప్యాడెపోయాయని, తక్షణమే నూతన పరుపులు, బెడ్స్ ఏర్పాటు చేయాలని, హాస్టల్స్‌కి ఎఎన్‌ఎంలు, డాక్టర్స్ విజిటింగ్‌లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, చారి, మహేష్, రాకేష్ తదితరులున్నారు.

## సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిఎం

### ఆసుపత్రిలో అందుబాటులో సరిపడా మందులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల స్టోరేజ్ యొక్క స్థితి, పేషెంట్‌లకు అందిస్తున్న మందుల యొక్క వివరాలను నేరుగా ఫార్మసి కౌంటర్ వద్ద ఉద్యోగులను అందుతున్న మెడిసిన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రతి రోజు దాదాపుగా ఏరియా ఆసుపత్రి, డిస్పెన్సరీలను కలుపుకొని 2500 మందికి ఓపి సేవలు అందించబడుతున్నాయని తెలిపారు. ఉద్యోగులకు 700 రకాల మందులు ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో ప్రతి సంవత్సరం ఉంటాయని, ఏప్రిల్ 2025 నుంచి ఈ గత రెండు నెలల్లో దాదాపుగా 15 లక్షల ఖర్చు పెట్టి మన దగ్గర అందుబాటులో లేని మందులు కూడా లోకల్ పర్చేస్ ద్వారా తెప్పించి ఉద్యోగులకు మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోబడ్డాయని, ప్రస్తుతానికి 700 రకాల మందులలో 525 రకాల మందులు ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిగతా 175 రకాల మందులు ఈ నెల ఆఖరుకు అందుబాటులోకి వచ్చేస్తాయని తెలిపారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల కోసం అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలని చేపడుతుందని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంతోపాటు డివైసిఎంఓ డాక్టర్ అంబిక, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి, ఏరియా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

జూలపల్లి, ప్రభాతవార్త:

నేటి ఉదయం 10 గంల నుండి 12 గంల వరకు జూలపల్లి, కాచాపూర్, తేలుకుంట విద్యుత్ ఉప కేంద్రములో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. విద్యుత్ ఉపకేంద్రంల మరమ్మత్తుల దృష్టా విద్యుత్ ఉప కేంద్రము పరిదిలో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏఈ పి. హరీష్ తెలిపారు.

# రామన్నపేట ను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలి

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం రామన్నపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనియువజన కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు, శుక్రవారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సుకు హాజరైన సందర్భంగా పలువురు రామన్నపేట, నూకపల్లి రెండు గ్రామాల లో సర్వే నెంబర్ల వలన రామన్నపేట గ్రామపంచాయతీ లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు, రామన్నపేట పక్కనే ఉన్న నూకపల్లి గ్రామాలకు వేరువేరుగా సర్వే నెంబర్లు కేటాయించబడినప్పటికీ , రెవెన్యూ గ్రామం నూకపెల్లి ఉండడం వలన తమ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లను కూడా నూక పెల్లి లో కలుపుతూ పట్టా పాస్ బుక్కులు ,ఆధార్ కార్డులు రావడం మూలంగా తమ గ్రామ పంచాయతీకి వచ్చే ఆదాయం నష్టపోవడమే కాకుండా అనేక చిక్కులు ఎదురవుతున్నాయని వివరించారు, రామన్నపేట, నూక పల్లికి కేటాయించిన సర్వే నెంబర్లకు ఎవరి గ్రామపంచాయతీకి వారే పర్మిషన్లు ఇచ్చే విధంగా



స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు, ఒక గ్రామ సర్వేనెంబర్ మరొక పంచాయతీలో పర్మిషన్ పొందడం పంచాయతీ ఆదాయం కోల్పో తుందని, అంతేకాకుండా అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు ఇప్పటికైనా అధికారులు రామన్నపేటను రెవెన్యూ గ్రామంగా ప్రకటించి తమ సమస్యలు పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, గడ్డం మల్లారెడ్డి కిషన్ రెడ్డి తిరుపతి రమేష్ రెడ్డి పాల్గొన్నారు

చొప్పదండి వార్త



## నోట్ బుక్స్ పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్


రామడుగు ప్రభాత వార్త,



మండలంలోనివన్నారం గ్రామంలో శుక్రవారం పాఠశాల ప్రారంభం దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో సాఫ్ట్వేర్ ఉద్యోగి గాజుల శ్రీనివాస్ 10,000 విలువగల నోట్ బుక్స్ ను అందజేయగా వాటినిమాజీ ఎంపీపీ జవాజి హరీష్ పంపిణీ చేసి మాట్లాడారు గ్రామ ప్రభుత్వ పాఠశాలకు గత సంవత్సరం నోట్ బుక్స్ తో పాటు వంట పాత్రలు అందజేశారని తెలిపారు పాఠశాలకు సామాజికసేవ చేస్తున్నందుకు గ్రామం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుంట ఓం ప్రకాష్ గుత్తూరి శ్రీనివాస్ పొన్నాల అజయ్ రవీందర్ లక్ష్మయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మానకొండూరు శాసన సభ్యులు సత్యనారాయణ లు రాష్ట్ర మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ కలిశారు ఈ మేరకు రాష్ట్ర మంత్రిగా ఆయన ప్రమాణ స్వీకారం చేయడంతో ఇద్దరు ఎమ్మెల్యేలు మంత్రి కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రామనంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎంఈఓ ను సన్మానించిన డిటిఎఫ్ నాయకులు

**చొప్పదండి ప్రభాతవార్త,** మండల విద్యాశాఖ అధికారి గా బాధ్యతలు చేపట్టిన పి.మోహన్ నుడి.టి.ఎఫ్. చొప్పదండి మండల శాఖ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉత్కం వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మండల విద్యావనరుల కేంద్రం లో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి రాష్ట్ర కౌన్సిలర్లు కానిగంటి రాజమౌళి, సముద్రాల అంజయ్య, జిల్లా కౌన్సిలర్లు ముద్దసాని శ్రీనివాస్, మొలుగురి శ్రీకాంత్, ఎం.డి. షరీఫ్, వీరేశం, సురేందర్ లు పాల్గొన్నారు



## మహిళలు ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలి

మున్సిపల్ కమిషనర్ నాగరాజు

**చొప్పదండి ప్రభాతవార్త,** మహిళలు ప్రభుత్వ వైద్య సేవలను తప్పకుండా వినియోగించుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ నాగరాజు అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన



ఆరోగ్య మహిళ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇల్లు సౌభాగ్యంగా ఉంటుందని అన్నారు ప్రభుత్వం మహిళలకు అన్ని రకాల పరీక్షలను అందుబాటులో తీసుకొని వచ్చిందని సూచించారు ఈ వసతులను నిరూపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీ కీర్తన ఆసుపత్రి సి హెచ్ ఓ వెంకటస్వామి మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ ఆసుపత్రి సూపర్వైజర్ శ్రీదేవి జాకీర్ హుస్సేన్ పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## తాహసిల్దార్‌కు వినతి పత్రం

గంగాధర,ప్రభాత వార్త..



మండలంలోని గర్శకుర్తి గ్రామంలో శుక్రవారం రోజున భూభారతి కార్యక్రమములో ఎమ్మార్వో అనుపమ రావు కు గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని పోచమ్మ ఆలయం ని సంబందించిన ఎకరం 19 గుంటలు భూమి ఉండేది అని.కానీ ఇప్పుడు సుమారు నాలుగు గుంటలు కూడా లేని పరిస్థితి ఉన్నది. పోచమ్మ ఆలయం భూమి సర్వే చేయించ గలరని. ఎమ్మార్వో అనుపమ రావు గ్రామ ప్రజలు వినతి పత్రం అంద జేశారు.ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు దాది మోహన్, బావన ఋషి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్, నాయకుడు అన్నల్ దాస్ శ్రీనివాస్,విశ్వకర్మ అధ్యక్షుడు వేములవాడ భాస్కరాచారి,పుల్కం బాపురెడ్డి,మిట్టపల్లి గణేశ్, తదితరులు పాల్గొన్నారు

## అనాధలకు అండగా స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమం

**రామడుగు,ప్రభాతవార్త..** మండల కేంద్రంలోని వెలిచాల గ్రామంలో స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమం ఎందరో అనాధలకు అభాగ్యులకు అండగా నిలుస్తుంది. శుక్రవారం రోజున తుమ్మల అనురాధనే అనాధ వృద్ధురాలు కరీంనగర్ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో చెట్ల కింద కాలం గడుపుతూ జీవిస్తున్నది పోలీసుల సహాయంతో స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమంలో చేర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బస్టాండ్ పోలీస్ అధికారులు ఆశ్రమ నిర్వాహకుడు మంచికట్ల శ్రీనివాస్ ఉన్నారు

## సీఎంపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

మల్యాల, ప్రభాతవార్త




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల ఇటీవల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనియెడల అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మల్యాల కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఎస్సై నరేష్ కుమార్ కి ఫిర్యాదు చేశారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ సంత ప్రకాష్ రెడ్డి, కోరేపు వెంకటేష్, తీపి రెడ్డి కిషన్ రెడ్డి, కొత్తకొండ శ్రీనివాస్, ఏలేటి రెడ్డి, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


## నేడు పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం మల్యాల, తకలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 14 శనివారం రోజు మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని మల్యాల ఏఈ దయానంద తెలిపారు, మల్యాల, తక్కలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని దీనివలన మల్యాల ఉపకేంద్రం పరిధిలోని మల్యాల, ముత్యంపేట, రాజారాం, నూకపల్లి తకలపల్లి విద్యుత్ స్టేషన్ పరిధిలో తక్కలపల్లి, మేడం పల్లి ,మానాల గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు,

## పాటల పల్లకిలో 12 గంటలు వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త,



పాటల పల్లకిలో 12 గంటలు వాల్ పోస్టర్లు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కరీంనగర్లోని తన నివాసంలోఆవిష్కరించారు. ఈ మేరకుతెలంగాణ ఉద్యమ కవి గాయకులు నేర్నాల కిషోర్ టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర నాయకులు చక్రాల రఘు , తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో కరీంనగర్ కళాభారతిలో పాటల పల్లకిలో 12 గంటల కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తుండడంతో ఆయన వాల్పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కళాభారుతున్న నిర్వహించే కార్యక్రమానికి హాజరు కావలసిందిగా నిర్వాహకులు కోరారు ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ప్రజా ఉద్యమ గాయకులు గుమ్మడి జలపతి ఉద్యమ కవి గాయకులు గసిగంటి కుమార్, బొనగిరి సదానన్దం,గాజె సంజీవ్ కుమార్, ములుగురి మధు, డొలక్ రాజు, కండె నగేష్, జంపన్న,తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**ప్రతి మండలానికి ఒక క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి జూన్ 13 ప్రభాతవార్త:

క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ధృఢత్వం లభిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మూడపల్లి ప్రీమియం లీగ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా విలేజ్ టూ విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు.గతంలో విద్యార్థి దశలో ఉన్న సమయంలో నేను కూడా కోర్టు లైన్ పోసే వాడినని అప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు.. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలకు జిల్లా పరిధిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు పెద్ద పీట వేస్తున్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు



చేయడం జరుగుతుందన్నారు... ఇప్పటికే సిరిసిల్ల పట్టణంలో బతుకమ్మ తెప్ప వద్ద క్రీడా ప్రాంగణాన్ని చూడటం జరిగిందని తెలిపారు..గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పీటిసి సభ్యులు నాగం కుమార్ నాయకులు చంటి దాసు, పుల్కం లచ్చయ్య, వట్టిమల్ల రవి, ప్రసాద్, దామోదర్ రెడ్డి, నారాయణ క్రీడాకారులు పాల్గొన్నారు.

## భూభారతి సదస్సులతో
## భూ సమస్యలకు పరిష్కారం

**మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి**

చందుర్తి జూన్ 13 ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులతో రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు, చందుర్తి మండలం కొత్తపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దీర్ఘకాలికంగా భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగిన రైతుల భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూభారతి కార్యక్రమాన్ని రూపొందించి రైతుల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు, మండలంలో రామన్నపేట, కట్ట లింగంపేట, కొత్తపేట గ్రామాల్లో ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహించగా భారీ స్పందన లభించింది, ఈ రెవెన్యూ సదస్సు లో రామన్నపేట గ్రామంలో 79 దరఖాస్తులు, కట్ట లింగంపేటలో 31, కొత్తపేటలో 13 దరఖాస్తులు వచ్చినట్లు తాహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు, మొత్తం మూడు గ్రామాల్లో 123 దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీలత,ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్, సీనియర్ అసిస్టెంట్ అంజాత్ సిబ్బంది కార్తిక్, తిరుపతి,హరీష్, శ్రీకాంత్ శివ, సురేష్, సాయి, పర్శరాములు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడ పాఠశాలలో
## ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**మండల విద్యాధికారి వినయ్ కుమార్**

చందుర్తి జూన్ 13 ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రాంతీయ క్రీడా పాఠశాలలలో నాలుగవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చంద్రుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు,రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ లలో నిర్వహిస్తున్న పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 4వ తరగతిలో అర్హులైన విద్యార్థులకు ఎంపిక ప్రక్రియను నిర్వహించనున్నామని విద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు. మూడంచెల పద్ధతిలో ఈనెల 16 నుండి 19 వరకు మండల స్థాయిలో, ఎంపికైన విద్యార్థులకు ఈనెల 25, 26 తేదీల్లో జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జూలై 1 నుండి 5 వరకు రాష్ట్రస్థాయిలో పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

చందుర్తి జూన్ 13 ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, ఏక సమ రూప దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు,ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జలందర్ రెడ్డి ఉపాధ్యాయులు ఈగ శ్రీనివాస్, బాల్ రెడ్డి, లక్ష్మణ్, బాన్సాజీ, మహేష్, పావని, సాగర్, శ్రీనివాస్, అశోక్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లావణ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఇన్‌ఛార్జి
## ఈవోగా రాధాభాయి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ఆలయ ఇన్‌ఛార్జి ఈఓగా రాధాబాయిని నియమిస్తూ శుక్రవారం ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేశారు. వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాధా బాయిని రాజన్న ఆలయ ఇన్‌ఛార్జి కార్య నిర్వహణాధికారిగా నియమించ వడంతో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఏఈఓ శ్రీనివాస్ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాజన్న ఈవోగా విధులు నిర్వర్తించి దేవాదాయ శాఖ రాష్ట్ర కార్యాలయంలో మల్టీజోన్ 2 డిసిగా బదిలీపై వెళ్లిన వినోద్ రెడ్డి కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్నారు. వీరికి స్వామి వారి కల్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వాదం ఇచ్చిన పిదప డిఈ రాం కిషన్ రావు, మహిపాల్ రెడ్డిలు శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు.

## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు
## హాజరు కావాలని ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2025 క్రీడా పోటీలు 14 తేదీ శనివారం నాడు హాజరుకావాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన జగిత్యాల బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు.

# వేములవాడ వార్త

## రామన్నపేటలో పోచమ్మ బోనాల పండుగ

చందుర్తి జూన్ 13 ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో పురగిరి క్షత్రియ పెరక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ బోనాల పండుగ ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం వర్షాకాలానికి ముందు పోచమ్మకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది, డప్పు చప్పుళ్ళు, బైండ్ల వారి నృత్యాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పోచమ్మ బోనాల పండుగలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు చిలుక పెంటయ్య, బైరగోని రమేష్, రమేష్ రావు, దుమ్ము ఆనందం, ఇస్మాయిల్, పోత రాజు తిరుపతి, నగేష్, రాజిరెడ్డి, ఏనుగుల శ్రీనివాస్, అజయ్, పెరుక సంఘ సభ్యులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజన్న గోశాలకు పచ్చగడ్డి వితరణ

చందుర్తి జూన్ 13 ప్రభాతవార్త:



వేములవాడశ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలకు చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన ఈగ లచ్చయ్య శుక్రవారం పచ్చి గడ్డిని విరాళంగా అందజేశారు, గోశాలలో పశువులు మృత్యువాత పడుతున్న విషయాన్ని తెలుసుకొని లచ్చయ్య చలించి పోయి గడ్డి వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో రాజన్న భక్తులు లింగం పేట రైతులు చందర్ రావు, రామరావు, బోడపట్ల జెలేందర్, ఈగ రాజు, రవి, ప్రవీణ్, ప్రతాప్,జలగం కృష్ణ రావు,కర్రె రవి, తదితరులు సహాయ సహకారాలు అందించారు, మల్యాల గ్రామానికి చెందిన టెంట్ హౌస్ మనోహర్ ఆటోను సమకూర్చారు, లింగంపేట ఎంపీటీసీ రమేష్ రావు పలువురిని చైతన్య పరుస్తూ రాజన్న గోశాలకు గడ్డిని తరలిస్తున్నారు,ఇంకా చుట్టూ గ్రామాలలో ఎవరి వద్ద అయిన మిగులు గడ్డి ఉంటే స్వామి వారి కోడెలకు ఇచ్చి పుణ్య కార్యక్రమంలో పాల్గొనాలని రమేష్ రావు పిలుపునిచ్చారు.

## ఎన్గల్ అంగన్వాడి కేంద్రాల
## ఆధ్వర్యంలో బడిబాట

చందుర్తి జూన్ 13 చందుర్తి:

మండలం ఎన్గల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం బాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు, అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఆటపాట ద్వారా సృజనాత్మక విద్యను అందించడం జరుగుతుందన్నారు, అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు, అలాగే ఒకటవ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు రమా, జ్యోతి, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# పదవి వ్యామోహంతోనే వెన్నుపోటు రాజకీయం చేసిన చరిత్ర నీది

**◗ తొట్ల తిరుపతి యాదవ్**

రామగిరి ప్రభాతవార్త:

మంథని నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోరుకునే దుదిల్ల కుటుంబం పదవుల కోసం ఎప్పుడు చూడలేదని, ప్రజలే తమకు మంచి నాయకుడు ఉండాలని వరుస విజయాలతో దుదిల్ల కుటుంబాన్ని ఆశీర్వదిస్తున్నారని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధును ఉద్దేశించి మాట్లాడుతూ పదవి వ్యామోహంతోనే వెన్నుపోటు రాజకీయం చేసి ప్రజలను మభ్యపెట్టి ఒకసారి గెలిచాడనీ, తన వక్ర బుద్ధి తెలిసిన ప్రజలు రెండుసార్లు ఓడించి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దుద్దిల్ల కుటుంబానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే మతిభ్రమించి మాట్లాడుతున్నాడని, ఎన్ని కల్పితాలు, కట్టుకథలు అల్లిన ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పదవులపై లేని ఆరాటం తమకు ఎందుకని ఎద్దేవా చేశారు. శ్రీధర్ బాబు కోసం పనిచేస్తామే కానీ పదవులు ఎన్నడు ఆశించలేదని, మంత్రి శ్రీధర్ బాబుకు ఏ పదవులు ఎప్పుడు ఎవరికి ఇవ్వాలో తమకంటే ఎక్కువ ఇంకెవరికి



తెలియదన్నారు. మంథని నియోజక వర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే నాయకుడి దగ్గర మేము పనిచేస్తున్నాం మాకు పదవుల పైన వ్యామోహం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చిచ్చులు పెట్టి ఏదో సాధించాలని చూసే నీ కుట్రను ప్రజలే తిప్పి కొడుతున్నారని అన్నారు. మా నాయకుడి దగ్గర నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని, మీలాంటి వారికి అర్థం కాదని, ఇకనైనా శ్రీధర్ బాబు దగ్గర నీతి, నిజాయితీ, సంస్కారంతో కూడిన రాజకీయం ఎలా చేయాలో చూసి నేర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మంథని ఏఎస్ డబ్ల్యుఓ ఆఫీసులో ఖాళీ కుర్చీల దర్శనం

**■మధ్యాహ్నమైన ఆఫీసుకు రాని ఉద్యోగులు**

**■ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథనిలో ప్రభుత్వ సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఏఎస్ డబ్ల్యు ఓ కార్యాలయం లో మధ్యాహ్నం 12 గంటలైనా అధికారులు కానీ సిబ్బంది కానీ రాకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ పనిచేసే కార్యాలయం పని చేసే సమయంలో తలుపులు తెరిచి వెళ్ళి పోతారు. కార్యాలయంలో అటెండర్ నుండి అధికారి వరకు ఒక్కరు కూడా అందుబాటులో ఉండరు. శుక్రవారం మంథనిలో ఎస్ డబ్ల్యూఓ ఆఫీస్ మధ్యాహ్నం 12:30 వరకు ఆఫీసులో అటెండర్ గాని జూనియర్ అసిస్టెంట్ గాని ఎవరూ లేరు ఇన్చార్జి ఎస్ డబ్ల్యూఓ కు ఫోన్ చేస్తే స్పందించరు. మూడుసార్లుకు ఫోన్ చేయగా లిఫ్ట్ చేసి ఆఫీసులో సిబ్బంది ఉన్నారని ఆఫీస్ సిబ్బంది నమాజ్ కు వెళ్లారని తెలిపినారు. ఆఫీస్ టైం లో నమాజుకు ఎలా వెళ్లడం అని అడగగా జిల్లా అధికారికి కంప్లైంట్ చేసుకోండి అని నిరక్ష్యంగా సమాధానం ఇచ్చారు. మంథని ఏఎస్ డబ్ల్యు ఓ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల పైన ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## భూభారతి సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

**■మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి**

చందుర్తి జూన్ 13 ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులతో రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు, చందుర్తి మండలం కొత్తపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దీర్ఘకాలికంగా భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఏళ్ల తరబడి కార్యాలయల చుట్టూ తిరిగిన రైతుల భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూభారతి కార్యక్రమాన్ని రూపొందించి రైతుల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు, మండలంలో రామన్నపేట, కట్ట లింగంపేట, కొత్తపేట గ్రామాల్లో ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహించగా భారీ స్పందన లభించింది, ఈ రెవెన్యూ సదస్సు లో రామన్నపేట గ్రామంలో 79 దరఖాస్తులు, కట్ట లింగంపేటలో 31, కొత్తపేటలో 13 దరఖాస్తులు వచ్చినట్లు తాహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు, మొత్తం మూడు గ్రామాల్లో 123 దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీలత, ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్, సీనియర్ అసిస్టెంట్ అంజాత్ సిబ్బంది కార్తీక్, తిరుపతి, హరీష్, శ్రీకాంత్ శివ, సురేష్, సాయి, పర్శరాములు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సుల పరిశీలన

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి 2025 ఆర్ఓఆర్ చట్టం లో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని గౌరాపూర్ గ్రామంలో ప్రణాళికలో భాగంగా శుక్రవారం రోజున నిర్వహించిన రెవెన్యూ భూభారతి గ్రామసభను జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆకస్మిక పరిశీలన చేశారు. పరిశీలనలో భాగంగా లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని తమ సమస్యల్ని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తహసీల్దార్ కిరణ్, ఆర్ ఐ కరుణాకర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు ఉన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

ఓదెల ప్రభాతవార్త :



ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదిక లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లోప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ అధికారి మడికొండ శ్రీనాథ్ పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయం పై పూర్తి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ, రైతు సోదరులు ప్రకృతి వ్యవ సాయం పై అవగాహన పెంచుకొని ప్రకృతి వ్యవస్నాయ చేసుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాల్లో వ్యవసాయ పద్ధతులూ చాలా వరకు మార్పులు జరిగాయి అని అన్నారు. పూర్వకాలం లో రైతులు సహజ సిద్ధంగా వ్యవసాయం చేసి సారవంతమైన భూములు మన తరాలకు అందించారని ప్రస్తుతం రైతులు పెరిగిన అవగాహన రీత్యా వ్యవసాయం లో అనేక రసాయనిక ఎరువులు పురుగు మందులు గడ్డి మందులు వాడుతున్నారు. దాని వలన భూ సారం దెబ్బతిని వ్యవసాయం లో పెట్టుబడి పెరుగుతుంది అన్నారు. రైతు సోదరులు భూసార పరీక్షలు చేసుకుంటూ సహజ సిద్ధ వ్యవసాయ పద్ధతులు పాటించాలీ అని అన్నారు. నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ ( ఎన్ ఎం ఎన్ ఎఫ్) పథకం లో భాగంగా నాంసానిపల్లి గ్రామం పైలట్ గ్రామం గా ఎన్నిక అయిందని. రైతు సోదరులు రసాయన ఎరువులు పురుగుమందులు కాకుండా సహజ సిద్ధ వ్యవసాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు రైతు వ్యవసాయ భూములలో భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య , రైతులు పాల్గొన్నారు.

## రైతులకు చట్టాలపై అవగాహన

ఓదెల ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రం లోని రైతు వేదిక లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయ విజ్ఞాన సదస్సును మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో నిర్వహించినారు ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి రైతు చట్టాల పై రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె స్వప్నరాణి మాట్లాడుతూ రైతు సోదరులు అదేవిధంగా ప్రజలు అందరూ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. చట్టాల పై అవగాహన ద్వారా నేర ప్రవృత్తి తగ్గడం అదేవిధంగా తొందరగా న్యాయం అందుతుంది అని అన్నారు. రైతు సోదరులు విత్తన ఎరువుల పురుగు మందుల చట్టాల పై అవగాహన కలిగి ఉండి నాణ్యమైన విత్తన ఎరువుల పురుగు మందులు తీసుకోవాలన్నారు. పేదవారికి ఎలాంటి సమస్య వచ్చిన న్యాయ సేవాధికార సంస్థ ను కలుస్తే మీకు అండగా నిలుస్తుందని వారన్నారు ఈ కార్యక్రమం లో పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ శ్రీనాథ్ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం భాను కృష్ణ న్యాయవాదులు బర్ల రమేష్ బాబు ఝాన్సీ శరత్ కుమార్ అదనపు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సంకీర్తన మండల వ్యవసాయ అధికారి భాస్కర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతమ్, మహేష్, ఏ ఈ వో సంధ్య రైతులు పాల్గొన్నారు

## కరాటేలో జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ సాధించిన మంథని జె కె ఏ షోటో ఖాన్ విద్యార్థులు

మంథని ప్రభాతవార్త:

11 న జపాన్ కరాటే అసోసియేషన్ అఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర



ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్, ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన మంథని ప్రాంతానికి చెందిన కరాటే బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో మంథని షోటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ పెద్దపల్లి జిల్లా జె. కె. ఏ. చీఫ్ ఇనిస్ట్రక్టర్ కోండ్ర నాగరాజు ఆధ్వర్యంలో మంథనికి చెందిన 5 గురు విద్యార్థులు పాల్గొని అత్యధిక ప్రతిభ ను కనబరచి బ్లాక్ బెల్ట్ సాధించారు. గత ఆరు సంత్సరకాలంగా షోటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతూ బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులువడ్లకొండ శ్రీనిత, నల్లవెల్లి నిక్షేప్ సాయి, పొట్ల శ్రావణ్ కుమార్, రంగు శ్రీ చరణ్, ఆరెపల్లి అర్జునాదిత్యలు ఉత్తీర్ణత పొంది బ్లాక్ బెల్ట్ సాధించటం జరిగింది. గ్రేడింగ్ టెస్టు పర్యవేక్షణగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ ఎగ్జామినర్ షియాన్ రాపోలు సుదర్శన్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ నూకల బానయ్య పర్యవేక్షిచారు. వారు మాట్లాడుతూ కరాటే వలన విద్యార్థులలో ఆత్మ స్థైర్యం, ఆత్మ రక్షణ, భౌతిక మానసిక ఒత్తిడిని, దృఢత్వం క్రమశిక్షణ పెంపొందించే విధంగా ఉంటుంది. ఈ రోజుల్లో అమ్మాయిలపై జరుగుతున్న దాడులను అరికట్టవచ్చు అని తెలిపారు. బ్లాక్ బెల్ట్ పొందిన విద్యార్థులను సీనియర్ కరాటే మాస్టర్ పర్ష బక్కయ్య, శంకర్ గౌడ్ అభినందించారు.

# ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ⊙ ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి

ఎండపల్లి,ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణలోని నిరుపేద కుటుంబాలకు నేడు సొంత ఇంటి కల నెరవేరిందని అర్హులైన ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారికి వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని అంబారిపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన 39 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, పిసిసి కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసిల్దార్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామానికి చెందిన మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరికీ ప్రొసీడింగ్స్ అందించినట్లు వివరించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల నివాస ప్రాంతానికి వెళ్లి అధికారులు లబ్ధిదారుల సమక్షంలో ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోయడం జరిగింది, కాగా సొంతింటి కల కోసం ఎన్నో



ఏళ్లుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ రాజ్యంగా పిలుచుకునే కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇండ్లు మంజూరు కావడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేసి,ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,ఇంచార్జి ఎంపీడీవో నరేష్ కుమార్ తహశీల్దార్ అనిల్ కుమార్ హౌసింగ్ ఏఈ గౌతమి, గ్రామపంచాయతీ కార్యదర్శి,అలాగే పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ధ్యావ మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గెల్లు శ్రీనివాస్,గాజుల విజయ్,మన్నె జితేందర్ లబ్ధిదారులు,కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## పత్తిపాక పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం 2025 జూన్ 13న పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో బడిబాట భాగంగా ఏర్పాటు చేసిన అక్షరాభ్యాస కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ధర్మారం మండలం ఇన్చార్జి తాసిల్దార్ సిహెచ్ ఉదయ్ కుమార్, విద్యార్థులకు, ఒకటవ తరగతిలో చేరిన పదిహేను మంది విద్యార్థులతో ఓనమాలు దిద్దించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅక్షర సేద్యంతోనే అందరి జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తాయని ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో బడిబాటలో భాగంగా ఏర్పాటు చేసిన అక్షరాభ్యాస ప్రతీ ఒక్కరూ జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే నిరంతరం చదువు నేర్చుకుంటూనే ఉండాలని అన్నారు. ప్రతీ ఒక్కరికి బాల్యదశ చాలా ముఖ్యమైనదని బాల్యంలో విద్యార్థులు ఏర్పరచుకున్న లక్ష్యాలే జీవిత గమనాన్ని నిర్దేశిస్తాయని అన్నారు. కావున విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని అన్నారు. విద్యార్థులంతా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై పాఠ్యంశాలను శ్రద్దగా నేర్చుకొని ప్రతిభవంతులవ్వాలని ఆకాంంచారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు మాట్లాడుతూ బడిబాటలో భాగంగా నేటి వరకు ఇరవై ఐదు మంది వివిధ పాఠశాలలకు పోయే విద్యార్థులను చేర్చుకోవటం గొప్ప విజయం అని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంశించారు. ఈ సందర్బంగా సరస్వతి దేవి,పూజ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకి పలకలపై ఓనమాలు పెట్టించటం జరిగింది. అనంతరం స్వీట్స్ అందజేశారు.ఈ కార్యక్ర ౕమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, హైస్కూల్ ఉపాధ్యాయులు విఠల్, ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు శ్రీలత, శారద, సునిల్, అంగన్వాడీ టీచర్ వినోద, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాటల పల్లకిలో 12 గంటలు పోస్టర్ ఆవిష్కరణ

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో జూన్ 13న ఈ నెల 15న కరీంనగర్ లోని కళాభారతిలో పాటల పల్లకిలో 12 గంటలు అనే పోస్టర్ ను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కళాకారుల సంఘం నాయకులు పోలవేణి శ్రీనివాస్, గంధం నారాయణ, ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాభారతిలో జరిగే పాటల పల్లకిలో 12 గంటల కార్యక్రమానికి రాష్ట్రం నుండి వివిధ రకాల కళాకారులు హాజరవుతునందున ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.అనంతరం ప్రధాన కూడల్లతో పాటు బస్టాండ్ ఆవరణలో పోస్టర్లను అతికించారు.ఈ కార్యక్రమంలో హరీష్ ,నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణకు పరిశుభ్రత పాటించాలి

### ⊙ మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంటుందని, వ్యాధుల నివారణకు ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అన్నారు.పట్టణంలోని 10,20 వ వార్డులలో వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వల పై స్ప్రే చేయడాన్ని,వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని, టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించడాన్ని మున్సిపల్ కమిషనర్ మోహన్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..పట్టణంలో దోమల బెడదను నివారించేందుకు ప్రజల సహకారం అత్యవసరం అని, దోమల లార్వా అభివృద్ధికి ఇది అనుకూల సమయమని,కూలర్లు, కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల,డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవ చ్చున్నారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్వి రాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,ఎండి నిజాం,అశోక్, నరేష్, నర్సయ్య,పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల హకీంపేట,కరీంనగర్,అదిలాబాద్ లలో 4వ తరగతి లో ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు మండల విద్యాధికారి జమునాదేవి ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 2016, ఆగస్టు 2017 మధ్యన జన్మించిన వారు ఈనెల 15వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ లలో మండల కేంద్రంలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో, జిల్లా స్థాయిలో 26వ తేదీ స్వామి వివేకానంద మినీ స్టేడియం డి వై ఎస్ ఓ ఆధ్వర్యంలో జగిత్యాలలో, జూలై 1, 2 వ తేదీలలో హకీంపేట స్కూల్ లో రాష్ట్రస్థాయి ఎంపిక నిర్వహించనున్నట్టు జమునా దేవి తెలిపారు. ఫిజికల్ పరీక్షలు నిర్వహించి మార్కుల ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలకు హాజరగు విద్యార్థిని, విద్యార్థులు వెంట ఆధార్ కార్డు ఫోర్త్ క్లాస్ స్టడీ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, థర్డ్ క్లాస్ ప్రోగ్రెస్ రిపోర్ట్, కుల ధ్రువీకరణ పత్రం తో పాటు 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకురావాలని తెలిపారు.

## బీర్ పూర్ మండల బిజెపి పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం బిజెపి నూతన కార్యవర్గాన్ని ఆమోదించి ప్రకటించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు. మండల అధ్యక్షులు ఆడెపు నరసయ్య ఆధ్వర్యంలో మండల కార్యవర్గాన్ని ప్రకటించినరు. మండల ఉపాధ్యక్షులుగా గర్శకుర్తి రమేష్, కందుకూరి లక్ష్మణ్, మామిడిపల్లి లింగన్న, భూపతి నర్సింగం, మండల ప్రధాన కార్యధర్సులుగా మ్యాదర వేణి మహేష్, బండారి రవి, కార్యదర్శులుగా కస్తూరి లక్ష్మణ్, మెర్గు గంగాధర్, దుంపేట మల్లేశం, జక్కుల నాగరాజ్, ట్రెజరీగా ఆడెపు అంజలి లు ఎన్నికైనట్టు ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు,మండల అధ్యక్షులు అడేపూ నర్సయ్య ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గనికి అభినందనలు తెలుపుతూ నూతన కార్యవర్గం మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలను ప్రోత్సహించాలని వివిధ కార్యక్రమాలతో బిజెపి పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలియజేశారు. మండలంలో వివిధ మోర్చాల కు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలో ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

### ■19న మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహణ

### ■మండల విద్యాధికారి జి. రామచంద్రం

ఎండపల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు హకీంపేట్, కరీంనగర్,ఆదిలాబాద్ లలో నాలుగవ తరగతిలో ప్రవేశానికై ఆసక్తిగల విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి జి .రామచంద్రం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రవేశానికి మొదట టిజిఎస్ ఎస్.తెలంగాణ.జివోవి.ఇన్ అనే వెబ్సైట్ లో ఈ నెల 15 వరకు దరఖాస్తు చేసుకోవాలనీ సూచించారు.192016 నుండి 318 2017 మధ్యన జన్మించి ఉండాలని,ఎండపల్లి మండల స్థాయిలో ఎంపికకు ఈ నెల 19 న గురువారం ఉన్నత పాఠశాల గుల్లకోట లో నిర్వహిస్తామని తెలిపారు. మండల స్థాయి ఎంపిక పోటీలకు హాజరయ్యే విద్యార్థులు, విద్యార్హత,జనన, కుల,ఆదాయ, ధృవీకరణ పత్రాలను వెంట తీసుకు రావాలని సూచించారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజా సంక్షేమం కోసం న్యాయం చేయాలని ఆలోచనలతో పేదవారిని ఆదుకోవాలని సదుద్దేశంతో రాజకీయాలకు ఆకర్షితుడై రాజకీయ ఆరంగ్రేయటం చేసిన నాయకుడిగా ప్రజా నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగిన మా ప్రియతమ పెద్దలు గౌరిశెట్టి రామ్మూర్తి దేశాయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి రాజేశం గౌడ్ రెండు సార్లు జగిత్యాల లో కౌన్సిలర్ గా జగిత్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్‌గా ప్రముఖ వ్యాపారవేత్తగా జగిత్యాల పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేసి ప్రజల మెప్పు పొందిన నాయకుడిగా వయస్సు మీద పడినను యువకుడిగా ప్రజా సేవే పరమార్ధంగా భావిస్తూ ముందుకెళుతూ తన 72వ జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ నీ మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మాజీ మంత్రి జీ. రాజేశం గౌడ్,వారితో పాటు జగన్నాధ్ ఇండస్ట్రియల్ చైర్మన్ ప్రమోద్ అగర్వాల్ కూడా పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- రాబోయే 4 ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- జిల్లాలో నాలుగు పోలీస్ స్టేషన్లు ప్రారంభించిన మంత్రులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:







గత పదేళ్లు బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని నాశనం చేశారని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే.నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావులతో కలిసి జిల్లాలో నాలుగు పోలీస్ స్టేషన్లు ప్రారంభించి మాట్లాడారు. మండల ఏర్పాటుకు కృషిచేసిన నాయకులు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాతే ఇక్కడ పోలీస్ స్టేషన్ వచ్చిందని అన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్టాల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేసే నాయకుడు పెద్దపల్లి ఎమ్మెల్యే గా ఉన్నారని మంత్రి అభినందించారు. ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులు అకస్మాత్తుగా ప్రజలలోకి వస్తారని, ఓడిపోయిన గెలిచిన తర్వాత కనిపించరని, పెద్దపల్లి ఎమ్మెల్యే మాత్రం ఓడిపోయిన సమయంలో కూడా పూర్తిస్థాయిలో ప్రజలలో ఉన్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా ప్రజలలో ఉంటూ పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచిన్నం చేసినప్పటికీ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అదనంగా నూతనంగా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలం పాలకుల కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ధి పొందారని, అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, పేదలకు సన్న బియ్యం పంపిణీ, 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు !!వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని, రాబోయే 4 సంవత్సరాల కాలంలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టాలని ప్రభుత్వ లక్ష ్యమని అన్నారు. మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మండలం ఏర్పాటు చేసిన 24 సంవత్సరాల తర్వాత స్థానిక ఎమ్మెల్యే కృషి ఫలితంగా నేడు పోలీస్ స్టేషన్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి హామీ మేరకు అత్యాధునిక సదుపాయాలతో ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. సామాన్య ప్రజలకు కష్టాలను పరిష్కరించే దిశగా పోలీస్ అధికారులు నేడు విధులు నిర్వహిస్తున్నారని, గ్రామ స్థాయి నుంచి పక్కాగా శాంతి భద్రతలు నిర్వహించేలా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని మంత్రి తెలిపారు. పోలీస్ స్టేషన్ కు చాలా తక్కువ మంది రావాలని, ప్రజలు శాంతియుతంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం ఎక్కడ ఆసుపత్రులను నిర్మించినా కూడా ప్రారంభోత్సవ సమయంలో ప్రాంత ప్రజలకు తక్కువ రోగాలు రావాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందాలని కోరుకుంటామని అదే విధంగా పోలీస్ స్టేషన్ కు రావాల్సిన పరిస్థితి ఎవరికి రావద్దని, తమ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను సొంత చుట్టాలు వస్తే ఏ విధంగా పరిష్కరిస్తామో ఆ విధంగా పోలీస్ సిబ్బంది పరిష్కరించాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలిగేడు మండలానికి అత్యధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. నిరుపేదలను స్పష్టంగా గుర్తించి వారికి సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలను వసతులను ప్రజా ప్రభుత్వం మెరుగుపర్చిందని, మన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సతీమణి ఇటీవల గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో ప్రసవించిందని ప్రభుత్వ ఆసుపత్రి ను ఉపయోగించే ప్రజలలో భరోసా కల్పించినందుకు మంత్రి జిల్లా కలెక్టర్ ను అభినందించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ఊమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 57వ మండలంగా 2001 సంవత్సరంలో ఎలిగేడు ఏర్పాటు కావడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎలిగేడు పోలీస్ స్టేషన్ హామి గత పాలకులు నిరక్ష ్యం చేసిందని, ప్రజా పాలన వచ్చిన తర్వాత శ్రీధర్ బాబు నాయకత్వంలో ముఖ్యమంత్రి ఒప్పించి నేడు ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మండల ఆఫీసు, తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ప్రజా పాలనలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలిగేడు మండల ప్రజల కోసం రాబోయే విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ, కమిషనరేట్ పరిధిలో నాలుగు నూతన పోలీస్ స్టేషన్‌లను ఒకే రోజు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే మంత్రి వర్యుల కృషి ఫలితంగా ఇది సాధ్యమైందని అన్నారు. ఎలిగేడు మండలంలో 12 గ్రామ పంచాయతీల పరిధిలో గల 20వేల జనాభాకు ఉపయోగపడేలా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని, 20 కిలోమీటర్ల ఏరియా పరిధిలో పోలీస్ స్టేషన్ నడిపించుకు నేందుకు అవసరమైన పోలీస్ సిబ్బంది ఎస్ఐ సిఐలను కేటాయించామని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను ఎలా రిసీవ్ చేసుకోవాలి అనే దానిపై సంపూర్ణ శిక్షణ సిబ్బందికి అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కనీస విద్యా ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా సంవత్సరం యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2025 26 విద్యా సంవత్సరంలో తొలిమెట్టు, ఉన్నతి వంటి వివిధ కార్యక్రమాల అమలు, పిల్లల అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పాఠశాలల తనిఖీ షెడ్యూల్, తదితర వివిధ అంశాలను జిల్లా విద్యాశాఖ వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రాథమికంగా పిల్లలకు తెలుగు, ఆంగ్లం చదవడం రాయడం, కనీస గణిత సామర్థ్యాలు ఉండేలా శిక్షణ అందించాలని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి యొక్క అభ్యాసన సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద విద్యార్థికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడ జడ్పీహెచ్ఎస్ బడిబాటలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బడి బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని గురుకులాల్లో డైట్ ఛార్జీలు 40శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200శాతం పెంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే విద్యార్థులందరికీ ఒకేరకమైన నాణ్యమైన, రుచికరమైన పౌష్టికాహారం అందించడానికి ఒకే మెనూ తయారు చేసి అందిస్తున్నామని వివరించారు. ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నియోజక వర్గ పరిధిలోని పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల బలోపేతం, పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 9వ వార్డు లో శుక్రవారం 11 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు.మాట్లాడుతూ జగిత్యాల పట్టణం లో నాణ్యతతో కూడిన పనులు జరుగుతున్నాయి..20 ఏండ్ల నుండి నిరుపయోగంగా ఉన్న ధరూర్ క్యాంప్ వాటర్ ట్యాంక్ ను ఉపయోగం లోకి తీసుకువచ్చాం 36 కోట్ల తో అమృత్ కార్యక్రమం లో భాగంగా తాగు నీటి పనులు జరుగుతున్నాయి హనుమాన్ వాడ ,పోచమ్మ వాడ ,శంకులపల్లి నీటి కొరత కు నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడతాంప్రజల సహకారం తో పట్టణం అభివృద్ధి సాధ్యం.ముఖ్యమంత్రి నీ కోరగానే 70 కోట్ల నిధులు జగిత్యాల పట్టణానికి మంజూరు..50 కోట్లు పట్టణానికి 20 కోట్లు విలీన ప్రాంతాలకు రాయికల్ కు 15 కోట్లు మంజూరు.50కోట్ల పనులు ఏ ఏ పనులు కు కేటాయించాలి జీవో లో స్పష్టం చేశారు.మౌలిక సదుపాయాలు కల్పనలు నిధులు ఉపయోగించుకోవాలని జీవో లో పేర్కొనడం జరిగింది.యావర్ రోడ్డు విస్తరణ కు కోరగానే నిధులు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి గారు గతం లోనే చెప్పడం జరిగింది.ప్రశ్నించడం కాదు పని చేయటం ముఖ్యం..జగిత్యాల అభివృద్ధి కి అధికారుల బాధ్యత కూడా ఉండాలి.లే అవుట్ లు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టరాదు అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు,దీని నాగేశ్వర్,సాగర్ రావు,సత్యం రావు,రఘుపతి బ్రహ్మండభేరినరేష్,బాలే శంకర్,మున్సిపల్ సిబ్బంది,మాజీ కౌన్సిలర్ లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రామిక వర్గ ఐక్యత సాధించినప్పుడు కూల నిర్మూలన

### కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మార్క్స్, పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో శ్రామిక వర్గ ఐక్యతను సాధించాలని, తద్వారా అప్పుడే కుల నిర్మూలన జరుగుతుందని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో కెవిపిఎస్ పెద్దపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల నాయకులకు రెండు రోజుల సామాజిక శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అనంతరం కుల సమస్య వర్గ దృక్పథం అనే అంశంపై క్లాసు బోధించారు. కెవిపిఎస్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. మొదటి రోజు శిక్షణ తరగతులకు ప్రారంభ సూచకంగా కెవిపిఎస్ జెండాను పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మొదుంపెల్లి శ్రవణ్ ఆవిష్కరించారు. అనంతరం తరగతులనుద్దేశించి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు మాట్లాడారు. మోడీ పాలనలో దేశంలో సామాజిక న్యాయంపై ప్రభుత్వ రంగ సంస్థలపై తీవ్రమైన దాడులు కొనసాగిస్తోందన్నారు. దళిత జనాభా ప్రకారం సబ్ ప్లాన్ నిధులను కేంద్ర బడ్జెట్ లో కేటాయించకుండా మోసం చేస్తుందన్నారు. ఎస్సీ ,ఎస్టీ రిజర్వేషన్లు పై కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దాడిచేస్తుందని విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ చేయకుండా నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ రంగ సంస్థలకు అప్పజెప్పుతుందన్నారు. ప్రైవేట్ రంగ సంస్థలలో రిజర్వేషన్ లు అమలు చేయకపోవడంతో రాజ్యాంగ హక్కులను దళితులు, బలహీన వర్గాలు పొందాలేక పోతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించి ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయల అంబేద్కర్ అభయ హస్తం ప్రకటించి అమలులో నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాజీవ్ యువ వికాస్ ద్వారా ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి రుణాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వివిధ షరతులను పెట్టి రాజీవ్ వికాస్ పథకానికి అనర్హులుగా ప్రకటిస్తే లబ్ధిదారులతో కెవిపిఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని తెలిపారు. కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీలకు 25 శాతం ఉచిత ప్రవేశాన్ని కల్పించే విధంగా ప్రభుత్వం నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కలెపెల్లి అశోక్, మొదుంపల్లి శ్రావణ్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్కే మోహన్ లక్షి ్మ, నవీన్, ప్రకాష్, సూరజ్, రాజు, అభి, మోహన్, సంజయ్, రినా తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఆజాది ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా బండ నిఖిల్ కుమార్ యాదవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిసి ఆజాది ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన బండ నిఖిల్ కుమార్ యాదవ్ నియమితుడయ్యాడు. ఈ మేరకు బిసి ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆయనను నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ బీసీ ఆజాది ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి బండ నిఖిల్ కుమార్ యాదవ్‌ను జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు ప్రకటిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన బీసీ ఆజాది ఫెడరేషన్ కార్యవర్గాలను ఏర్పాటు చేసి ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా మహనీయుల ఆలోచన విధానంతో, గత ఉద్యమాల అనుభవాలతో పట్టుదలతో నిరంతర కృషితో ముందుకు సాగాలని, జిల్లా వ్యాప్తంగా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికల భాస్కర్, ప్రధాన కార్యదర్శి కరీం, రాజు ముదిరాజులకు ఈ సందర్భంగా బండ నిఖిల్ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశం కొరకు ఎంపిక పోటీలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న హకీం పేట, ఆదిలాబాద్, కరీంనగర్ క్రీడా పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంగాను 4వ తరగతికి ప్రవేశం పొందగోరు విద్యార్థులకు అర్హతలు: 01.09.2016 నుండి 31.08.2017 మధ్య జన్మించి, నా వారు అర్హులని మండల విద్యాధికారి మహేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి ఎంపిక పోటీలు ఈనెల 18 బుధవారం రోజున మండల కేంద్రంలోని జెడ్పీహెచ్చస్ నందు ఉదయం 10.00 గంటలకు ఒరిజినల్ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికేట్ , రెండు పాస్పోర్టు సైజు ఫోటోలతొ హాజరు కావాలని ఆయన తెలిపారు అదనపు సమాచారం కొరకు .92476 83220 91779 64751 8106523773సెల్ నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## కేటీఆర్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా చర్లపల్లి సురేష్ గౌడ్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని జీలకుంట గ్రామములో ఏర్పాటు చేసిన సమావేశానికి కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ హాజరై జీలకుంట గ్రామానికి చెందిన చర్లపల్లి సురేష్ గౌడ్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతు అధికార పార్టీ ఇచ్చినటువంటి హామీలపైన ఎప్పటికప్పుడు నిలధిస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ తీరును ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లాలోని కేటీఆర్ సేన ను గ్రామ గ్రామ నా బలంగా విస్తరింపజేస్తామన్నారు. అనంతరం సురేష్ గౌడ్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు మ్యాడ గోని శ్రీకాంత్ గౌడ్ కు రాష్ట్ర అధ్యక్షుడు మింగాని మనోహర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు. అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేస్తూ నిరంతరం ప్రజాసమస్యలపైన పోరాటం చేస్తూనే మరొక సారి కెసిఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రి చేసుకునే దిశగా కేటీఆర్ సేన పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రౌతు జలపతి,ఉపసర్పంచ్ కోమల్ రెడ్డి,సీనియర్ నాయకులు రమణారెడ్డి,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మరెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కింద పడ్డ గీత కార్మికుడు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామానికి చెందిన పొన్నాల తిరుపతి గౌడ్ అనే గీత కార్మికుడు ప్రతిరోజు లాగే గ్రామ శివారులోని తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలపాలైన తిరుపతి గౌడ్ ని చికిత్స నిమిత్తం జగిత్యాల జిల్లాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తిరుపతి నిరుపేద కుటుంబానికి చెందినవాడు కాగా తిరుపతి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బోనాల జాతరకు సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ముదిరాజుల వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన జగిత్యాల ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు. ముదిరాజ్ కుల బాంధవుల ఇంటి దైవం శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల జాతర పండుగ సందర్భంగా జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో లైటింగ్ చలువ పందిళ్లు మొరం వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి వినతిపత్రాన్ని అందజేశారు.స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ ద్వారా పెద్దమ్మ తల్లి బోనాల జాతర ఏర్పాట్లను నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంబాల రాము,అధ్యక్షులు నీలం పెద్దలు ఉపాధ్యక్షులు రాజేష్ ప్రధాన కార్యదర్శి కట్ట గంగాధర్ సహాయ కార్యదర్శి కట్టరాజ్యం కోశాధికారి జగదీష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలో 4 కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించే సమీకృత మార్కెట్ పనులకు శుక్రవారం రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సుధా ్చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ్చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్య ఆచూకీ కోసం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తమ ఇంట్లో జరిగిన గొడవ కారణంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం సూరంపేట గ్రామానికి చెందిన బాణాల రాకేష్ తండ్రి రాజయ్య 29 సంవత్సరాలు కులం దక్కలి అను వ్యక్తి యొక్క భార్య బాణాల మోనిక 25, చిన్న కొడుకు రామ్ చరణ్ 3సం. ను తీసుకొని మోనిక స్వగ్రామమైన స్టేషన్ ఘన్పూర్ కి వెళ్తానని గురువారం రోజున ఉదయం 8 గంటల ప్రాంతంలో ఇంట్లో నుండి వెళ్లినట్లు బాణాల రాకేష్ అన్న గణేష్ కు చెప్పి వెళ్లినట్లు ఫిర్యాదు లో తెలిపారు. ఫిర్యాదుదారుడు తన భార్య ఫోన్ కి కాల్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చినట్లు వారి తల్లిదండ్రులను సంప్రదించగా వారు తమ కూతురు తమ ఇంటికి రాలేదని తెలిపినట్లు ఫిర్యాదుదారుడు బంధువులతో చుట్టుపక్కల అంతా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం రోజున ఫిర్యాదు చేయగా కొడిమ్యాల ఎస్ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. బాణాల మోనిక, బాణాల రామ్ చరణ్ ల యొక్క ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే మల్యాల సిఐ 8712656818, కొడిమ్యాల ఎస్ఐ సందీప్ 8712 656831 నెంబర్లను సమాచారము ఇవ్వాలని సూచించారు.

## పిల్లల్ని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలి

### అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట మండల స్థాయి కార్యక్రమాన్ని శుక్రవారం రోజున ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు అధికారి వీరలక్షి ్మ, సూపర్వైజర్ సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ లత జిల్లా సంక్షేమ అధికారి నరేష్ లో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తారని తద్వారా పిల్లలలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పిల్లల్లో పౌష్టిక ఆహారం, ఆటపాటల ద్వారా విద్యను అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అన్నారు. జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి నరేష్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో బోధించే బోధన ద్వారా పిల్లలలో మెదడు అభివృద్ధి జరుగుతుందని పిల్లలను విద్య నేర్చుకోవడానికి అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. అదేవిధంగా భోజన మెనూలో భాగంగా ఎగ్ బిర్యానీ పౌష్టికాహారాన్ని పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, ఎంఈఓ శ్రీనివాస్, సూపర్వైజర్లు పవిత్ర, ఉమ, శారద, జానకి, జ్యోతి, మహేశ్వరి, అంగన్వాడీ టీచర్లు విజయలక్షి ్మ, సుజాత, హసీనా, స్వప్న, మమత, అర్చన, అంగన్వాడి ఆయాలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై అవగాహన అవసరం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై అవగాహన అవసరమని, రక్తహీనత లేకుండా ఉండాలంటే పోషకాహారం తీసుకోవడం అవసరమని చైల్డ్ వెల్ఫేర్ కమిటి జిల్లా చైర్ పర్సన్ ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లిలో ఒకటవ, రెండవ అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు



పాటించాలని, గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవడం వల్ల తమకే కాకుండా పుట్టబోయే వారికి కూడా మంచి జరుగుతుందని అన్నారు. బాలింతలు తప్పనిసరిగా తమ పిల్లలకు ముర్రుపాలను పట్టాలని అన్నారు. సిడిపిఒ మరాఠీ సుగుణ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు రక్తహీనత లేకుండా చూసుకోవాలని, దాని కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో గర్భిణీ స్త్రీలు బాలింతలు తెలుసుకోవాలని అన్నారు. అనంతరం ముర్రుపాలు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి, ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం పలు వివరాలను తెలిపారు. ఏఎన్ఎం, ఆశలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల విషయంలో జాగ్రత్త వహించాలని, లో పోషణ ఉన్న పిల్లల్ని పి.హెచ్.సి కి, ఎన్.హెచ్.ఆర్.సి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించాలని అన్నారు. అమ్మ బాట అంగన్ వాడి బాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ నాగరాజు, జిల్లా పరిరక్షణ బాలల కేంద్రం అధికారి పర్వీన్, జిల్లా మహిళ సాధికారత కేంద్రం అధికారి రోహిణి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ కాంట్రాక్టు పద్మ, ప్రొటెక్షన్ ఆఫీసర్ శాంత, సోషల్ వర్కర్ రమేష్, సిడబ్ల్యూసి శేఖర్, మహేష్, అంగన్ వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆయాలు, ఆశాలు, మహిళా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ చైర్మన్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవస్థాన చైర్మన్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

హైదరాబాద్‌లో తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లందకుంట శ్రీ సీతారామ



చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానం చేశారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం యొక్క చిత్రపటం లడ్డు ప్రసాదం స్వామివారి ముత్యాల తలంబ్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మహిళా కమిషన్ చైర్మన్ ని ఒకసారి దేవస్థానం దర్శనం కోసం రావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోడిశాల పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, ఎండి. లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో పాడి గేదె మృతి

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల ధర్మారం రెండవ వార్డులో మారపెల్లి పద్మకు చెందిన పాడి గేదె ప్రమాదవశాత్తు కరెంట్ పోలుకు కరెంటు షార్ట్ సర్క్యూట్ కావడంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన మారేపల్లి పద్మ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితులు, గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను కోరారు.



# విద్యార్థుల జీవితాలు సంతోషం, విజయం, సాహసాలతో కూడి ఉండాలి

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సింగాపూర్ హుజురాబాద్ లో చివరి సంవత్సరం ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విద్యార్థుల వీడ్కోలు సమావేశము డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ అధ్యక్షతన సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు తాము చదువుతున్న కోర్సు ముగింపునకు వచ్చిందని, అంతమాత్రాన చదువుకు ముగింపు కాదని అన్నారు. మానవుడు నిరంతర విద్యార్థి అని, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా విద్యను అభ్యసించవలసి వస్తుందని, ఆధునిక శాస్త్రీయ సాంకేతిక విజ్ఞాన విషయములు రోజుకు నవీకరణ చెందటం వలన కొత్త కొత్త



ఎలక్ట్రానిక్స్ పరికరాలు, సాఫ్ట్వేర్ అప్లికేషన్లు వస్తున్నాయని, వాటిని మన రోజువారి జీవితంలో కాకుండా పరిశ్రమలలో వివిధ సంస్థలలో వాడుతున్నారని, కొత్తగా వచ్చిన శాస్త్రీయ పరికరాలను, సాఫ్ట్వేర్‌లను పనిచేయుటకు నిరంతరము నేర్చుకోవలసి వస్తుందని తెలిపారు. ఒకసారి నేర్చుకున్న విషయమును కొద్ది కాలం తర్వాత ఆధునీకీకరించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, అందువలన చదువు పూర్తయినట్లు కాదని వివరించారు. ఇప్పుడు కంప్యూటర్ రంగంలో కాకుండా కోర్ సబ్జెక్టులు అయినా మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాలలో ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. కేవలం ఉద్యోగం కొరకు మాత్రమే ప్రయత్నించకుండా ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే విధంగా స్టార్ టప్స్ ను అనగా కొత్త పరిశ్రమలను స్థాపించి యువతకు ఉద్యోగం ఇచ్చే దిశగా వెళ్లాలని, చివరి సంవత్సర విద్యార్థులకు వివరించారు. ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రభుత్వ, మల్టీనేషనల్ కంపెనీలలో అపార ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి, డీన్, డాక్టర్ ఎంవి సతీష్ కుమార్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ అధిపతి డీన్ డాక్టర్ యోగేష్ పుండలిక్, డీన్ అకాడమిక్, డాక్టర్ జి. మల్లయ్య, వీడ్కోలు సమావేశ అధ్యాపక సమన్వయకర్త గౌరి పుండలిక్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

ఇల్లందకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మండల విద్యాధికారి కె. రాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒకటో తరగతిలో నమోదైన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండల విద్యాధికారి కె. రాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత యూనిఫామ్స్ అందించడం జరుగుతుందని, గ్రామంలోని తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. గోపి, ఉపాధ్యాయులు బి, వరలక్ష్మి, ఎస్. సంపత్, జే. వీరస్వామి, సతీష్, పాఠశాల విద్యార్థినీ , విద్యార్థులు పాల్గొన్నారు.



# అలరించిన ఫ్రెషర్స్ డే వేడుకలు......

*తిమ్మాపూర్, వార్త :*

మండలం లోని రామకృష్ణ కాలనీ లో గల స్థానిక వాగేశ్వరి యంత్ర కళాశాలలో శుక్రవారం బీటెక్ సీ ఏస్ ఈ (ఏ. ఐ) రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదటి సంవత్సరం సీ ఏస్ (ఏ. ఐ !!యం ఎల్




) విద్యార్థులకు "ఆరంబ్" పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారని కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ప్రస్తుతం ఏ. ఐ సాంకేతికతో వైద్య విద్యారంగంలో పెను మార్పులు వస్తున్నాయి అన్నారు. అంతేకాకుండా వేగంలో ,మేధస్సులో( తి. )వచ్చే రెండేళ్లలో మానవాళిని అధిగమిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి , మెంబర్స్ ఆఫ్ ది సొసైటీ విశ్వనాథ్ వినోద్, సిహెచ్. ప్రకాష్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ .శ్రీనివాస్ ,డిఈన్(తి. !! లీలి) విభాగపతి డాక్టర్ ఈ శ్రీకాంత్ రెడ్డి ,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ మంత్రిని కలిసిన నాయకులు

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గడ్డం వివేక్ వెంకటస్వామి వారి స్వగృహంలో శుక్రవారం



రోజున కలిసి పుష్పగుచ్ఛంతో జివిఎస్ గడ్డం వెంకటస్వామి ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా, అధ్యక్షులు మాసం సది కుమార్ శుభాకాంక్షలు తెలిపినట్లు ప్రభాత వార్తకు తెలిపారు. ఈ సందర్భంగా సది కుమార్ మాట్లాడుతూ ఆనాడు కాకా వెంకటస్వామి కార్మికులు, కర్షకుల అభివృద్ధి కోసం కష్టపడి కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సేవల్ని అందించినది ఆనాడు కాకా అయితే నేడు తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా తనయుడు గడ్డం వివేక్ అని హర్షం వ్యక్తం చేశారు.

# సెమిస్టర్ వైజ్ బ్యాక్‌లాగ్ పేపర్లను క్లియర్ చేసుకునే చివరి అవకాశం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలలో అండర్ గ్రాడ్యుయేషన్/పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రొఫెషనల్ నాన్‌ప్రొఫెషనల్ కోర్సులు (సెమిస్టర్ వైజ్) పూర్తి చేసి, బ్యాక్‌లాగ్ ఉన్న అభ్యర్థులకు 2025-26 విద్యాసంవత్సరంలో తమ బ్యాక్‌లాగ్ పేపర్లను క్లియర్ చేసుకునేందుకు చివరి అవకాశం ఇవ్వడం జరిగింది అని తెలియచేస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఉత్తర్వుల ప్రకారం, అండర్ గ్రాడ్యుయేషన్/పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రొఫెషనల్ నాన్‌ప్రొఫెషనల్ కోర్సులు (సెమిస్టర్ వైజ్) పూర్తి చేసి, బ్యాక్‌లాగ్ ఉన్న అభ్యర్థులు తమ థియరీ పేపర్లు, ప్రయోగ పరీక్షలు, ప్రాజెక్ట్ వర్క్, సెమినార్లు పూర్తి చేసుకోవచ్చు అని. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి అని తెలిపారు.

**- ఈనెల16నుంచి స్పోకెన్ ఇంగ్లీష్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తరగతులు..:**

కాకతీయ విశ్వవిద్యాలయ సెంటర్‌ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) అధ్వర్యంలో ఈనెల16 వ తేది నుంచి 40రోజుల పాటు ప్రతీరోజు సాయంత్రం 4.30 నిమిషాల నుంచి 6.00గంటల మధ్య విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగంలో స్పోకెన్ ఇంగ్లీష్, పర్సనాలిటీ డెవలప్మెంట్" తరగతులు నిర్వహిస్తున్నట్టు సెల్ సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపస్ విద్యార్థులు రూపాయలు 200/ నమోదు రుసుము, ఇతరులు రూపాయలు1500/ యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ నాన్ యూనివర్సిటీ ఫండ్ అకౌంట్" లో చెల్లించి తరగతులు హాజరుకావచ్చు అని తెలియచేశారు.